


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 16 మే 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 169
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. అష్టమి ఉ.7.19, మఖ రా.7.08, వర్జ్యం ఉ.6.01 నుంచి 7.46 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు దుర్ముహూర్తం ఉ.9.47 నుంచి 10.38 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.46 వరకు

## నాకు ముస్లిం స్నేహితులే
# అన్నం పెట్టేవారు



- ఈద్ రోజున ఆ వర్గానికి చెందిన కుటుంబాలే మాకు ఆహారం ఇచ్చేవారు
- ఓటు బ్యాంకు రాజకీయాలు నేనెప్పుడు చేయలేదు
- నా వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించి మాత్రమే
- సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్‌ను బలంగా నమ్ముతాను
- ఓ మీడియా ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోడీ

తన వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించి మాత్రమేనని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. తన వ్యాఖ్యలను ముస్లిం సమాజం గురించి అంటూ వక్రీకరించి జరిపిన దుష్ప్రచారంపై ఆశ్చర్యపోయానన్నారు. చిన్నప్పుడు తమ ఇంట్లో ఈద్ పండగను కూడా నిర్వహించేవారమని కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను. సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్‌ను బలంగా నమ్ముతాను.

6లో

## భయపడకండి
### పాక్ ఆక్రమిత కశ్మీర్ మనదే


- మేమే వెనక్కి తెస్తాం
- హోమ్ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ భారత్ లో భాగమని అన్నారు. మరోసారి ప్రధానిగా మోదీ అధికారంలోకి రాగానే ఈసారి పాక్ ఆక్రమిత కశ్మీర్ ను కూడా వెనక్కి తీసేసుకుంటామని వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బంగాల్‌లోని సిరాంపూర్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ భారీ బహిరంగ సభ జరిగింది.

6లో


### టేట్ పాలిటిక్స్‌కు ఆగస్టు ఫీవర్ తప్పదా?



6లో

- పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్కు రిఫరెండమేనా?
- బీజేపీకి డబుల్ డిజిట్ ఇస్తున్నారా?
- ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ జనం ఎటువైపు నిలిచారు?
- ఎలాంటి మలుపు అన్నదే ఇప్పుడు సస్పెన్స్

### నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

- 117 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 17 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 1.84 శాతం పతనమైన ఏషియన్ పెయింట్స్ షేర్ విలువ

### దేశంలో అత్యధిక పోలింగ్ ఏపీలోనే



2లో

- ఈసీవో ముఖేష్ కుమార్ మీనా వెల్లడి
- రాష్ట్ర వ్యాప్తంగా 81.86 శాతం పోలింగ్ నమోదైందని స్పష్టీకరణ
- 13వ తేది అర్ధరాత్రి 2 గంటల వరకు పోలింగ్ జరిగింది

### మోడీకి ఏది ఇష్టమో అది వండిపెడతా..?



6లో

- మరి తింటారా..? ప్రధానికి సీఎం మమతా ఆఫర్
- ప్రజల ఆహారపు అలవాట్లలో జోక్యం చేసుకోవడం తగదంటూ చురకలు
- హిందువులను అవమానిస్తున్నారంటూ మమతపై బిజెపి నేతలు ఫైర్

### తెలంగాణకు తలమానికంగా మరో ప్రాజెక్టు



6లో

- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ట్రయల్ రన్ సక్సెస్
- రెండు యూనిట్లలో ఫేజ్ -1 తో టీఎస్ జెన్ కో ముందడుగు
- విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేస్తున్న జెన్ కో
- తెలంగాణ విద్యుత్ వెతలు తీరేందుకు అవకాశాలు

## పల్నాడులో
# ఘోర ప్రమాదం



2లో

- బస్సు ప్రమాద ఘటనపై సీఎం వైఎస్ జగన్ దిగ్భ్రాంతి
- మరణించినవారి కుటుంబాలకు సంతాపం
- వారి కుటుంబాలకు అండగా నిలుస్తామన్న సీఎం
- ఆరుగురి మృతి బాధాకరం : చంద్రబాబు నాయుడు

## మెట్రోకు మరో
# మార్గం



6లో

- ఎల్ అండ్ టీ వైదొలిగినా స్వాగతిస్తాం
- మహాలక్ష్మీ ఉచిత బస్ ప్రయాణం విజయవంతం
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ లో మెట్రో రైలు, దాని నడిపిస్తున్న ఎల్ అండ్ టీ (లార్సన్ అండ్ టర్బో) పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహాలక్ష్మి ఉచిత బస్రైడ్ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం వల్ల హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టీ (లార్సన్ అండ్ టర్బో) ఇండియా వైదొలగాలని ఉవ్విళ్లూరుతుంటే స్వాగతిస్తున్నామన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### అంతా ఇంతే!



అధికారంలో ఉన్న వాళ్ల మాటలు వింటే ఇలాగే ఉంటుంది సార్

## ఏపీలో హింసాత్మక ఘటనలపై
# ఈసీ ఆగ్రహం

- సీఎస్, డీజీపీకి సమన్లు జారీ
- చంద్రగిరి అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం
- ఘటనల పట్ల స్థానిక అధికారుల నిర్లిప్తంగా, నిర్లక్ష్యం
- పలు అంశాలను క్రోడీకరిస్తూ నేరుగా సీఈసీకి నివేదిక




2లో

ఎల్నాడు, చంద్రగిరి సహా పలు హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల్లోనూ అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి వివరణ ఇవ్వాల్సిందిగా ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాలను ఆదేశించింది. ఈ ఘటనలపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా ఈసీ సమన్లు పంపింది.

## పల్నాడులో
# ఆరని మంటలు

- కారంపూడి తెలుగుదేశం కార్యాలయంపై పిన్నెల్లి అనుచరులు దాడి
- కారంపూడి, పిడుగురాళ్ల, గురజాల, సత్తెనపల్లిలో ఘర్షణ
- మాచర్ల, పెదకూరపాడు, నర్సరావుపేట నియోజకవర్గాల్లోనూ ఘర్షణలు
- కేంద్ర బలగాల మోహరింపు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు



2లో

ఎల్నాడు.. దాడులు, ప్రతిదాడులతో పల్నాడు జిల్లా అట్టుడుకుతోంది. పోలింగ్ ముగిసినా...పల్నాడు జిల్లాలో కక్షలు చల్లారలేదు. పోలింగ్ సందర్భంగ తలెత్తిన విభేధాలు, ఘర్షణలు మరుసటి రోజూ కొనసాగాయి.

## రాజకీయాలను పక్కన బెట్టి
# రైతులను ఆదుకోవాలి

- తరుగు పేరుతో క్వింటాల్‌కు మూడు కేజీలు తీయడమా
- ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలి
- తెలంగాణ భవన్‌లో సమీక్షా సమావేశంలో కేటీఆర్



6లో

రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరించి రాజకీయాలపైనే దృష్టి పెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలుపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్ల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. తరుగు పేరుతో క్వింటాల్కు మూడు కేజీలు తీస్తున్నారని.. రైతులకు అన్యాయం చేయొద్దని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ రోడ్డెక్కి ఆందోళన చేస్తుందని హెచ్చరించారు.



# వైసీపీకి నేను రాజీనామా చేశానని తప్పుడు ప్రచారం చేయించారు

జూన్ 4న ఊహించని ఫలితాలు రాబోతున్నాయని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. పోలింగ్ జరిగిన సరళిని చూస్తుంటే ఫ్యాన్ గాలి బలంగా వీచిందని అనిపిస్తోందని చెప్పారు. జగన్ ముఖ్యమంత్రిగా విశాఖలో ప్రమాణస్వీకారం చేస్తారని... రెండు, మూడు రోజుల్లో ప్రమాణస్వీకారం తేదీని ప్రకటిస్తామని అన్నారు. రాజకీయాల్లో నీతి, నిజాయతీ, హామీల అమలు ముఖ్యమని... జగన్ అత్యున్నత విలువలు పాటిస్తూ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని మహిళల మద్దతు జగన్ కే ఉందని బొత్స చెప్పారు. మహిళల ఓట్లు వైసీపీకే పడ్డాయని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి మహిళ వైసీపీకే ఓటు వేశారని చెప్పారు. జగన్ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ప్రజలు నమ్మారని...ఆ నమ్మకంతోనే వైసీపీకి ఓటు వేశారని అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఆయన స్థాయికి తగని భాషను వాడారని బొత్స మండిపడ్డారు. కుటుంబాలపై వ్యక్తిగత దూషణలు కూడా చేశారని విమర్శించారు. పోలింగ్ కు ముందు రోజు తాను వైసీపీకి రాజీనామా చేశానంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయించిన వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పై ప్రజల్లో ఆందోళన కలిగించేందుకు యత్నించారని అన్నారు. పోలింగ్ రోజున కూడా వైసీపీ శ్రేణులపై దాడులు చేయించారని మండిపడ్డారు.

టీడీపీ ఓటమి ఖాయమయిందని... చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని బొత్స అన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చేంత వరకు వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టేలా చంద్రబాబు మాట్లాడిస్తారని... వైసీపీ శ్రేణులు ఎవరూ ఉద్రిక్తతలకు గురి కావొద్దని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సఖ్యత ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తే సహించబోమని వ్యాఖ్యానించారు.

# పల్నాడులో ఆరని మంటలు



- కారంపూడి తెలుగుదేశం కార్యాలయంపై పిన్నెల్లి అనుచరులు దాడి
- కారంపూడి, పిడుగురాళ్ల, గురజాల, సత్తెనపల్లిలో ఘర్షణ
- మాచర్ల, పెదకూరపాడు, నర్సరావుపేట నియోజకవర్గాల్లోనూ ఘర్షణలు
- జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులు,
- కేంద్ర బలగాల మొహరింపు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

ఎల్నాడు.. దాడులు, ప్రతిదాడులతో పల్నాడు జిల్లా అట్టుడుకుతోంది. పోలింగ్ ముగిసినా...పల్నాడు జిల్లాలో కక్షలు చల్లారలేదు. పోలింగ్ సందర్భంగ తలెత్తిన విభేధాలు, ఘర్షణలు మరుసటి రోజూ కొనసాగాయి. కారంపూడి, పిడుగురాళ్ల, గురజాల, సత్తెనపల్లిలో ఘర్షణలో నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశారు. గుంపులుగా బయట తిరిగినా...రెచ్చగొట్టేలా కవ్వింపు చర్యలకు పాల్పడినా అరెస్ట్ చేస్తామని ఎస్పీ హెచ్చరించారు..

చల్లారని మంటలు

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తలెత్తిన విభేదాలతో పల్నాడు జిల్లాలో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. పోలింగ్ అనంతరం జరిగిన అల్లర్లు, దాడులు, ప్రతిదాడులతో పోలీసులు అప్రమత్తమయ్యారు, తంగెడలో బాంబుదాడులు, కారంపూడి లో పిన్నెల్లి అనుచరులు తెలుగుదేశం కార్యాలయంపై దాడి చేయడంతో పాటు వాహనాలను ధ్వంసం చేశారు. పోలింగ్ సందర్భంగా గాయపడిన వారిని పరామర్శించే పేరిట ఆయన మందీమార్బలంతో కారంపూడి వచ్చిన ఆయన తెలుగుదేశం కార్యాలయంపై దాడి చేసి కార్లకు నిప్పుపెట్టారు. సీఐ నారాయణస్వామి తలపగులగొట్టారు.

గురజాల నియోజకవర్గం తంగెడ లోనూ పెట్రోలు బాంబులు వేసి దుకాణాలు తగులబెట్టారు. కొత్తగణేశునిపాడులోనూ ఇరువర్గాలు కవ్వింపు చర్యలకు దిగాయి. భారీ వాహనాలు, అనుచరులతో హల్‌చల్ చేస్తుండటంతో ఏ క్షణం ఏం జరుగుతుందోనని పల్నాడు ప్రజలు భయపడిపోతున్నారు. మాచర్ల, పెదకూరపాడు, నర్సరావుపేట, గురజాల, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ఘర్షణలు జరగడంపై ఉన్నతాధికారులు స్పందించారు. పల్నాడులో జరిగిన ఘర్షణలను చంద్రబాబు డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. అదనపు బలగాలను పంపి పరిస్థితులను అదుపు చేయాల్సిందిగా కోరారు. సున్నితమైన గ్రామాలకు కేంద్ర బలగాలను పంపినట్లు సమాచారం. పరిస్థితి ఇంకా అదుపులోకి రాకపోవడంతో పల్నాడు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశారు.

**భద్రత కట్టుదిట్టం**

నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంగళవారం సాయంత్రం 6 గంటల 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. ముగ్గురికి మించి ఎక్కువ మంది గుమికూడరాదని, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, అనుమానాస్పదంగా సంచరించకూడదని పోలీసు అధికారులు హెచ్చరించారు. పల్నాడు జిల్లాలో శాంతిభద్రతలను అదుపు చేయడంలో పోలీసులు విఫలమవ్వడంతో స్వయంగా ఎన్నికల సంఘమే రంగంలోకి దిగింది. జిల్లాకు అదనపు బలగాలు తరలించాలని అధికారులను ఆదేశించింది. వైసీపీతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేల అనుచరులు టీడీపీ నేతల్ని టార్గెట్‌గా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారని చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.

ఈసీ ఆదేశాలతో పారామిలటరీ బలగాలను పల్నాడుకు జిల్లాకు డీజీపీ పంపారు. మాచర్ల పట్టణంతోపాటు, గ్రామాల్లో పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. దాదావు వెయ్యిమంది అదనపు బలగాలను పల్నాడు జిల్లాకు తరలించారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లోనే ఉండనుంది. పల్నాడు జిల్లాలో గొడవలు జరుగుతాయని ముందే సమాచారం ఉన్నా పోలీసులు సరైన రీతిలో భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లే గొడవలు జరిగినట్లు తెలుగుదేశం నేతలు ఆరోపించారు. ఇప్పటికైనా వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలను అదుపులోకి తీసుకోలేదని మండిపడుతున్నారు. బహిరంగంగా రోడ్లపైకి రాడ్లు, కర్రలు తీసుకుని హల్‌చల్ చేసినా...కనీసం పోలీసులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నేతలను అరెస్ట్ చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# ఓటమి భయంలో వైసీపీ నేతలు



అమరావతి: ఓటమి భయం వైకాపా నేతలను నరరూప రాక్షసులుగా మార్చేసిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. తెదేపాకు ఓటు వేశారనే అనుమానంతో పెళ్లకూరుమిట్టకు చెందిన గర్భిణిపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నచ్చినట్లు ఓటు వేసే స్వేచ్ఛ కూడా లేకుండా చేసిన వైకాపా పతనం ఖాయమన్నారు. గర్భిణికి మెరుగైన వైద్యం అందించి నిందితులను అరెస్టు చేయాలని లోకేశ్ డిమాండ్ చేశారు.

తిరుపతి జిల్లా పెళ్లకూరుమిట్టకు చెందిన గర్భిణి అరుణ తెదేపాకు ఓటేశారన్న అక్కసుతో వైకాపా నేత, ఎన్‌డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి వర్గీయులు ఆమెపై దాడికి తెగించారు. అరుణ మంగళవారం ఇంటి వద్ద ఉండగా ఇదే ప్రాంతానికి చెందిన కామిరెడ్డి అనుచరులు ఆమె పొట్టపై కాళ్లతో తన్ని దాడి చేశారు. మా పెద్దాయనకు ఎదురుతిరిగి ఎక్కడినుంచో వచ్చి తెదేపాకు ఓటేస్తావా? అంటూ దూషించారు. అస్వస్థతకు గురైన ఆమెను కుటుంబసభ్యులు శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి పంపారు. వైఎస్ఆర్ జిల్లాలో ఉంటున్న ఆమె ఓటేయడానికి పుట్టింటికి వచ్చారు. దాడిపై ఫిర్యాదు తీసుకున్న పోలీసులు సాయంత్రం వరకు కేసు నమోదు చేయలేదు.

# నేడు మహారాష్ట్రకు చంద్రబాబు



అమరావతి.... ఎపిలో సార్వత్రిక ఎన్నికలు ముగియడంతో ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి రిలీఫ్ అయ్యింది. మళ్లీ అధికారంలో వచ్చే సంకేతాలు వెలువడటంతో ఆపార్టీ జాతీయాధ్యక్షుడు చంద్రబాబునాయుడు పుణ్యక్షేత్రాల బాట పట్టారు. రేపు మహారాష్ట్రలోని కొల్హాపూర్ వెళ్లనున్నారు. అక్కడి శ్రీమహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం షిర్డీ చేరుకుని సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుంటారు.ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే తిరుమల శ్రీవారి ఆలయాన్ని దర్శించుకున్న చంద్రబాబు ఆ తర్వాత మోదీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వారణాసి వెళ్లారు. రేవు మహారాష్ట్ర వెళ్తున్నారు. కాగా, ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గెలువు తమదేనని చంద్రబాబు ధీమాగా ఉన్నారు. ఆలయాల సందర్శనలో బిజీబిజీగా గడువుతున్నారు.

# దేశంలో అత్యధిక పోలింగ్ ఆంధ్రప్రదేశ్‌లోనే

- ఈసీవో ముఖేష్ కుమార్ మీనా వెల్లడి
- రాష్ట్ర వ్యాప్తంగా 81.86 శాతం పోలింగ్ నమోదైందని స్పష్టీకరణ
- 13వ తేది అర్ధరాత్రి 2 గంటల వరకు పోలింగ్ జరిగింది



అమరావతి ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 81.86 శాతం పోలింగ్ నమోదైందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. అమరావతి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలింగ్ కు సంబంధించిన కీలక విషయాలు వెల్లడించారు. 13 వ తేదీ అర్ధరాత్రి 2 గంటల వరకు పోలింగ్ జరిగిందని తెలిపారు. సాయంత్రం 6 తర్వాత 3500 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కొనసాగిట్లు వివరించారు. మంగళవారం రాత్ర వరకూ ఈవీఎంలను సీల్ చేసే ప్రక్రియ జరిగిందన్నారు. పరిశీలకుల నుంచి రీ పోలింగ్‌కు ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని స్పష్టం చేశారు. 33 ప్రాంతాల్లో 350 స్ట్రాంగ్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మొత్తం 3,33,40,560 మంది పార్లమెంట్ స్థానాలకు ఓటు వేశారని, అలాగే అసెంబ్లీ కి 3,33,40,333 ఓటు వేసినట్లు గణాంకాలను వెల్లడించారు. కేవలం ఈవీఎంల ద్వారా మొత్తం 80.66 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. అలాగే 1.2 శాతం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు నమోదయ్యాయని, ఈ రెండింటినీ కలిపితే రాష్ట్ర వ్యాప్తంగా 81.86శాతం పోలింగ్ జరిగినట్లు పేర్కొన్నారు. 4,97,000 మంది పోస్టల్, హోం బ్యాలెట్ వినియోగించుకున్నారన్నారు.

దేశంలోనే అత్యధిక పోలింగ్ నమోదైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ పెరగడం మంచి సంకేతమన్నారు.పోల్ తర్వాత తాడిపత్రి, మాచర్ల, చంద్రగిరి, నరసరావు పేటలో చాలా హింసాత్మక ఘటనలు జరిగాయని వివరించారు. నాలుగు ప్రాంతాల్లో 144 సెక్షన్ పెట్టి, అదనపు బలగాలు మోహరించామన్నారు. అభ్యర్థులు అందరినీ హౌస్ అరెస్టు చేయాలని అదేశాలిచ్చినట్లు తెలిపారు. ఘటనకు బాధ్యులైన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. లు ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపాలని ఇప్పటికే ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ఘటనలు అరికట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 715 ప్రాంతాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు.

రాష్ట్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారి వివరాలు ఇలా..

అసెంబ్లీ స్థానాలకు..

పురుషులు 1,64,30,143

మహిళలు 1,69,08,678

థర్డ్ జెండర్ 1512

పార్లమెంట్ స్థానాలకు..

పురుషులు 1,64,30,359

మహిళలు 1,69,08,684

థర్డ్ జెండర్ 1517

# ఎన్నికల్లో ఎన్ఆర్ఐల కృషి అనన్య సామాన్యం



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో మే 13వ తేదిన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు ప్రవాసాంధ్రులు ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి పోలింగ్ ప్రక్రియలో భాగస్వామ్యంకావడం అనన్యసామాన్యమని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. మేము సైతం అంటూ వివిధ దేశాల్లో స్థిరపడ్డ ఎన్ఆర్ఐలు ఏపీకి చేరుకుని దాదావు నెల రోజులుగా ఎన్డీయే కూటమి గెలువు కోసం పనిచేయడం అద్వితీయమని, వారి సేవలు మరవలేనివని కొనియాడారు. మంగళవారం సాయంత్రం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవి, గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఆర్ఐ గ్రాట్యుటీ డిన్నర్ కార్యక్రమంలో అధినేత చంద్రబాబునాయుడు జూమ్‌కాల్ ద్వారా పాల్గొని ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎన్డీయే కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పలువురు ఎన్ఆర్ఐలు ఆసక్తి చూపించారు. వెంకట్ కోడూరి, మాలేపాటి సురేష్ తదితరులు ఎన్నికల వేళ తాము నిర్వహించిన విధులు, పోలింగ్ సరళిని చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా అధినేత చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఓటుహక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని, అలా ఏపీలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం కోసం దేశవిదేశాల్లోని ఎన్ఆర్ఐలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడం అభినందనీయమన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక పాలసీ తీసుకొచ్చి ఎన్ఆర్ఐల సమస్యల కోసం పనిచేస్తామన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎన్ఆర్ఐల సంక్షేమంపై దృష్టిపెట్టకపోవడంతో వారిద్వారా రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు రాకుండా ఆగిపోయాయని, గల్ఫ్ దేశాల్లోని ఎన్ఆర్ఐలు ప్రమాదం బారినపడితే రూ.లక్ష, ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.10 లక్షలు, అక్కడ వారికి ఏదైనా న్యాయ సమస్యలు తలెత్తితే రూ.50 వేల వరకు అందేలా నాడు టీడీపీ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చంద్రబాబు గుర్తు చేశారు. ఏపీ ఎన్ఆర్టీ విభాగం కింద టీడీపీ హయాంలో ఇమ్మిగ్రేషన్, ఇతర సమస్యలతో ఇబ్బంది పడేవారిని స్వదేశాలకు తరలించడంతోపాటు దుబాయ్ తదితర గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ ఇప్పించడం కోసం తమ ప్రభుత్వం రెండు శిక్షణ కేంద్రాలు నిర్వహించిందన్నారు. మన రాష్ట్రం నుంచి ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే వారికి మంచి వేతనం లభించేలా, వారికి శిక్షణ అందించేలా సదరు కేంద్రాలను నడపడం జరిగిందన్నారు.

# ఏపీలో హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం




- సీఎస్, డీజీపీకి సమన్లు జారీ
- చంద్రగిరి అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం
- పలు హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆరా
- ఘటనలపట్ల స్థానిక అధికారుల నిర్లిప్తం, నిర్లక్ష్యం
- పల్నాడులో స్వయంగా పర్యటించిన ఏపీ ప్రత్యేక అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా
- పలు అంశాలను క్రోడీకరిస్తూ నేరుగా సీఈసీకి నివేదిక

అమరావతి: పల్నాడు, చంద్రగిరి సహా పలు హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల్లోనూ అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి వివరణ ఇవ్వాల్సిందిగా ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాలను ఆదేశించింది. ఈ ఘటనలపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా ఈసీ సమన్లు పంపింది. హింసాత్మక ఘటనలు జరుగుతాయని ముందే హెచ్చరికలు ఉన్నా .. పోలింగ్ రోజు అంత నిర్లిప్తంగా ఎందుకు వ్యవహరించారని ఈసీ ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశించింది. ఈమేరకు ఇద్దరు అధికారులు గురువారం దిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల కమిషన్ ముందు హాజరై వివరణ ఇవ్వనున్నారు. ఎన్నికలతో పాటు అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపట్ల స్థానిక అధికారులు నిర్లిప్తంగా, నిర్లక్ష్యంగా వదిలేసినట్టు ఈసీ గుర్తించింది. పల్నాడులో స్వయంగా పర్యటించిన ఏపీ ప్రత్యేక అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా ఈ అంశాలను నేరుగా సీఈసీకి నివేదించినట్టు తెలుస్తోంది.

పోలింగ్ అనంతరం మంగళవారం తాడిపత్రి, తిరుపతి, కారంపూడి రణరంగంగా మారాయి. తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆవరణలో వైకాపా నాయకులు మారణాయుధాలతో రెచ్చిపోయారు. ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించేందుకు వచ్చిన చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం చేశారు. చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి.. ఆయన కుమారుడు, ప్రస్తుతం పార్టీ అభ్యర్థి మోహిత్‌రెడ్డిల అనుచరులు సమ్మెట, కర్రలు, రాళ్లు, బీరు సీసాలతో దాడులు చేస్తూ వీరంగం సృష్టించారు. నానితోపాటు ఆయన డ్రైవర్, గన్‌మెన్లపై ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. తేరుకునేలోగానే దుండగులు దాడి చేయడంతో గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరిపారు. వెరవకుండా వైకాపా మూకలు దాడిని కొనసాగించడంతో నాని భుజానికి గాయాలయ్యాయి. గన్‌మెన్ తలకూ తీవ్రగాయమైంది.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడిలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులతో విధ్వంసం సృష్టించారు. తన కారుపై ఎవరో రాయి వేశారనే నెపంతో తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. కారంపూడి మీదుగా వెళ్తుండగా ఆయన కాన్వాయ్‌లోని ఓ కారుపై గుర్తుతెలియని వ్యక్తి రాయి విసిరాడనే నెపంతో ఆగ్రహంతో ఊగిపోయారు. సమీపంలోనే ఉన్న తెదేపా కార్యాలయం వైపు కాన్వాయ్ వెళ్లి ఆగింది. కార్లలో ఉన్న వైకాపా గూండాలు కర్రలు, కత్తులు, రాడ్లు బయటకు తీసి తెదేపా కార్యాలయంలోకి దూసుకెళ్లారు. కుర్చీలను పగలగొట్టారు. రాళ్లు విసిరారు. ఫ్లెక్సీలను చించేశారు. తలుపులు ధ్వంసం చేశారు. అటుగా కారులో వెళ్తున్న తెదేపా కార్యకర్త మస్తాన్ జానీబాషా కుమారుడు బుడ్డు, షేక్‌జాన్‌ను అడ్డుకున్నారు. వారిని బయటకు రప్పించి దాడి చేసి, ఆపై కారుకు నిప్పుపెట్టారు. రోడ్లపై తిరుగుతూ బీభత్సం సృష్టించారు. దుకాణదారులపైనా దాడులకు తెగబడ్డారు. వున్నమ్మ తోవుడు (టిఫిన్ అమ్ముకునే)బండిని విరగ్గొట్టారు. అక్కడే కూర్చొని ఉన్న ఆమె కుమార్తె, మనవరాలిపై దాడి చేశారు.

అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎన్నికల ముందు అన్నట్లుగానే విధ్వంసకాండను సృష్టించారు. తాడిపత్రిని యుద్ధభూమిగా మార్చారు. తాడిపత్రిలోని చింతలరాయుని పాళెంలో ఉన్న వైకాపా ఏజెంట్లు సంజీవ, అజయ్, మరో నలుగురు కలసి తెదేపా ఏజెంట్ భాను, ఆ పార్టీ వర్గీయుడు మోహన్‌లపై దాడికి దిగారు. అంతలో తెదేపా నాయకుడు సూర్యముని అనుచరులు వైకాపా ఏజెంట్ సంజీవను నిలదీయగా అతను ఎమ్మెల్యే పెద్దారెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. ఎమ్మెల్యే ఆవేశంతో ఊగిపోయి నా వర్గీయుడినే ప్రశ్నిస్తారా? అని తన అనుచరులతో సూర్యముని ఇంటి వద్దకు వెళ్లి రాళ్లదాడికి దిగారు. స్పెషల్ కమాండెంట్ శ్రీనివాసరావు.. బలగాలతో వెళ్లి అల్లరి మూకలను చెదరగొట్టారు. వైకాపా మూకల దాడిలో ఆయనతోపాటు పట్టణ సీఐ మురళీకృష్ణకు తీవ్రగాయాలయ్యాయి. ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. ఈ విషయం తెలియగానే మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సూర్యముని ఇంటి వద్దకు వచ్చి పరామర్శించారు. ఆ తర్వాత తెదేపా వర్గీయులు పెద్దారెడ్డి అరాచకాన్ని నిరసిస్తూ రాస్తారోకో చేశారు. అనంతరం అక్కడి నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోకి చేరుకోగా, అక్కడ దాడికి పక్కా వ్యూహంతో ఉన్న వైకాపా వర్గీయులు ట్రాక్టర్లతో రాళ్లను తెప్పించుకుని తెదేపా వారిపైకి విసిరారు. తెదేపా వర్గీయులపై బాణసంచా పేల్చారు.

# జూన్ 4న వైసీపీ చరిత్ర సృష్టించబోతోంది



అమరావతి....జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. అన్ని ప్రధాన పార్టీలు కూడా గెలువుపై పూర్తి ధీమాతో ఉన్నాయి. తాజాగా ఏపీ మంత్రి మేరుగ నాగార్జున మీడియాతో మాట్లాడుతూ... జూన్ 4న వైసీపీ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని చెప్పారు. నిజమైన ప్రజా నాయకుడు జగన్ కు ఏపీ ప్రజలు మరోసారి పట్టం కట్టబోతున్నారని అన్నారు. రాష్ట్రంలో రామరాజ్యం రాబోతోందని తెలిపారు. పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగిన ఎన్నికల యుద్ధంలో వైసీపీ మరోసారి అధికారంలోకి రాబోతోందని చెప్పారు. పేదలంతా వైసీపీకే ఓటు వేశారని అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఫ్రస్ట్రేషన్ లోకి వెళ్లిపోయారని మేరుగ చెప్పారు. ఈ కారణంగానే పల్నాడులో వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను పెంచాలని కోరినా ఈసీ పట్టించుకోలేదని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై చంద్రబాబు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. పోలీసులు టీడీపీకి కొమ్ముకాశారని మేరుగ విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమాలకు పాల్పడిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైసీపీకి అండగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులకు టీడీపీ ఉసిగొల్పిందని మండిపడ్డారు. సంక్షేమ పథకాల డబ్బులు ప్రజల ఖాతాల్లోకి రాకుండా అడ్డుకున్నది చంద్రబాబేనని చెప్పారు.

# ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించిందని ఎలా నమ్మాలి


గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికల కమిషన్ పక్షపాత ధోరణితో వ్యవహరించిందని, టీడీపీ దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోలేదని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసాంఘిక శక్తులు రాజకీయ కక్షతో దాడులు, హింసాకాండ కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయ కక్షతో బడుగు బలహీన వర్గాలపై దాడులకు చేశారు. ఈసీ ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. పోలింగ్ సమయంలో టీడీపీ గూండాలు ఎక్కడికక్కడ తెగబడ్డారు.పోలింగ్ సజావుగా జరగకూడదని టీడీపీ దాడులు చేసింది. టీడీపీ దాడులపై డీజీపీకి, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశామని సజ్జల చెప్పారు. రిగ్గింగ్ చేయాలనే ఆలోచనతో దాడులకు తెగబడ్డారు. కూటమి నేతలు చెప్పినచోటే పోలీసు అధికారులను మార్చారు. ఈసీ నియమించిన పోలీస్ అధికారులకు రాష్ట్రంపై అవగాహన లేదు. టీడీపీ నేతలు ఇచ్చి పార్టీకి పోలీస్ అబ్జర్వర్ హాజరయ్యారు. పోలింగ్‌కు ముందే పోలీస్ ఉన్నతాధికారులను మార్చేశారు. ఎక్కడైతే పోలీస్ అధికారులను మార్చారో అక్కడే హింస జరిగింది. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించిందని ఎలా నమ్మాలని సజ్జల ప్రశ్నించారు.

ఈసీ వైఫల్యం కారణంగానే పల్నాడులో గొడవలు : పోలింగ్ రోజు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను హౌస్ అరెస్ట్ చేశారు. టీడీపీ అభ్యర్థులు మాత్రం యథేచ్ఛగా తిరిగారు. గురజాలలో ఓ గుడిలో తలదాచుకున్న దళితులపై దాడులు చేశారు. ఈసీ వైఫల్యం కారణంగానే పల్నాడులో గొడవలు జరిగాయి. వీటన్నిటికి ఎన్నికల కమిషనే బాధ్యత తీసుకోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం విధుల్లో కూడా టీడీపీ దూరింది. పురందేశ్వరి ఎవరిపై ఫిర్యాదు చేశారో వారిని బదిలీ చేశారు. వారు కోరిన అధికారులను వేశారు. మొత్తం 29 మంది అధికారులను ఉన్నట్టుండి ట్రాన్స్‌ఫర్ చేశారు. విష్ణువర్ధనరావు అనే రిటైర్డ్ ఆఫీసర్ ఇచ్చిన విందుకు పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా వెళ్లారు. విష్ణువర్ధన్ రావు టీడీపీ నేత సుజనాచౌదరికి దగ్గరి మనిషి. అలాంటి వ్యక్తి ఇచ్చిన విందుకు పోలీసు అబ్జర్వర్ వెళ్లితే ఇక ఎన్నికలు ప్రశాంతంగా ఎలా జరుగుతాయి?. టీడీపీ ఆఫీసులో రూపు దిద్దుకున్న ప్లాన్ ని దీపక్ మిశ్రా ద్వారా ఈసీ అమలు చేసింది. రెడ్డి, ఎస్సీ, ఎస్టీ అధికారులు అందరినీ వరుసపెట్టి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎవరిపై



ఫిర్యాదు వచ్చినా విచారణ చేయకుండానే వెంటనే ట్రాన్స్‌ఫర్ చేశారు. ప్రకాశం, పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలో అధికారులను మార్చారు. అక్కడే ఎక్కువ హింస చెలరేగిందని సజ్జల ధ్వజమెత్తారు. జరుగుతున్న దాడులన్నీ ఒన్ సైడే జరుగుతన్నాయి.

# ఓటమి భయంతోనే అరాచకాలు



అమరావతి....ఏపీలో పోలింగ్ తర్వాత టీడీపీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ టీడీపీ నేతలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్ల రామయ్య, అమర్నాథ్రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. రౌడీలు, గూండాలను జగన్ పెంచి పోషిస్తున్నారని టీడీపీ నేతలు మండిపడ్డారు. ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు, కార్యకర్తలపై వైసీపీ దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. పోలీసులు ఇంకా జగన్ కనుసన్నల్లోనే నడుస్తున్నారని విమర్శించారు. వైసీపీ అరాచకాలపై గవర్నర్ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. జగన్ పాలనలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం కావడం బాధాకరమన్నారు. తాడిపత్రిలో ప్రభాకర్ రెడ్డి ఇంటిపై దాడులు చేయడంపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రగిరిలో పులివర్తి నానిపై హత్యాయత్నం వైసీపీ అరాచకానికి పరాకాష్ఠగా అభివర్ణించారు. గూండాలు, రౌడీలను ముందే తీసుకొచ్చి మాచర్లలో మోహరించారని టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. పోలింగ్ తర్వాత కూడా దాడులు చేస్తున్నారంటే వైసీపీ ఎంతగా బరితెగించిందో అర్థమవుతోందని నేతలు మండిపడ్డారు. మాచర్లలో పర్యటించి తమ కార్యకర్తలకు ధైర్యం కల్పించడంతో పాటు పరిస్థితులను చంద్రబాబుకు నివేదిస్తామన్నారు. హింసా రాజకీయాలకు పాల్పడిన వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు టీడీపీ నేతలు.



# నా మాట పోలీసులు పట్టించుకోవట్లేదు

కర్నూలు : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం నారాయణ్స్వామి గురించి అందరికీ తెలుసు. మనసులోని ఏమీ ఉంచుకోరు. ఏది అనుకుంటే అది బయటకు చెప్పడం ఆయన నైజం. సొంతపార్టీ అయినా, విపక్ష టీడీపీ అయినా ఆయనేం పట్టించుకోరు. ఎన్నికల పోలింగ్ తర్వాత ఆ పార్టీకి చెందిన నేతలు ఒకొక్కరుగా మీడియా ముందుకు వచ్చి మాట్లాడు తున్నారు. టీడీపీ నేతలతో పోలీసులు కుమ్మక్కు అయిపోయారని ఆరోపించారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం నారాయణ స్వామి కూడా అదే పంథాను ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. తాజాగా నారాయణ స్వామి తన ఆవేదనను మీడియా ముందు వెళ్లగక్కారు.
తన మాటలు పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు డిప్యూటీ సీఎం. ఎస్పీ, డీఎస్పీలు చంద్రబాబుకు తొత్తుగా మారారన్నది ఆయన ఆరోపణ. మరి ఐదేళ్లు అధికారంలో ఉన్నది ఆ పార్టీ. అప్పుడు పనిచేసిన పోలీసులే, ఇప్పుడు ఉన్నారు. కాకపోతే ఎన్నికల సంఘం కొందరు అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసింది. లోకల్‌లో ఉన్నది అప్పుడున్న పోలీసులే. మరి ఆయన ఆవేదన ఏంటోనని తెలుగు తమ్ముళ్లు సెటైర్లు వేస్తున్నారు.
తమకు పోలీసుల రక్షణ అవసరం లేదని, తన శక్తి ఉన్నంతవరకు తమ జాతిని తామే కాపాడుకుంటామని చివరలో వ్యాఖ్యానించారు డిప్యూటీ సీఎం నారాయణ స్వామి. ఇంతకీ ఆయనకు వచ్చిన కష్టం ఏంటో చెప్పలేదు.
టీడీపీ ప్రభుత్వంలో ముద్రగడ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఇప్పుడు నారాయణ స్వామి వంతైంది. అన్నట్లు ఈసారి ఎన్నికల్లో వైసీపీ పార్టీ నారాయణస్వామికి టికెట్ ఇవ్వలేదు. స్వామికి బదులుగా ఆయన కూతుర్ని రంగంలోకి దించింది.

# పల్నాడులో ఘోర ప్రమాదం

● బస్సు ప్రమాద ఘటనపై సీఎం వైఎస్ జగన్ దిగ్భ్రాంతి ● మరణించినవారి కుటుంబాలకు సంతాపం ● వారి కుటుంబాలకు అండగా నిలుస్తామన్న సీఎం ● ఆరుగురి మృతి బాధాకరం : చంద్రబాబు నాయుడు ● దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ● ఏపీలో రోడ్డు ప్రమాదాలపై పవన్ తీవ్ర దిగ్భ్రాంతి



గుంటూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేటలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. చిలకలూరి పేట–పర్చూరు జాతీయరహదారిపై బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. చిలకలూరిపేట ఈవూరవారిపాలెంలో జరిగిన ఈ ప్రమాదంలో ట్రావెల్స్ బస్సును టిప్పర్ ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి బస్సు, టిప్పర్ పూర్తిగా తగలబడ్డాయి. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్, టిప్పర్ డ్రైవర్, నాలుగురు ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. 32 మందికి గాయాలు అయ్యాయి. మృతుల్లో ఎనిమిదేళ్ల చిన్నారి ఉంది. గాయపడి వారిని గుంటూరులోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చినగంజాం నుంచి హైదరాబాద్‌కు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులు బాపట్ల జిల్లా చినగంజాం మండలం నీలాయపాలెం వాసులుగా పోలీసులు గుర్తించారు. ఎన్నికలలో ఓటువేసి తిరిగి హైదరాబాదు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద ఘటన సమాచారాన్ని 108, పోలీసులకు చేరవేయటంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకున్నారు. బైపాస్ పనులు జరుగుతుండటం, తారురోడ్డుపై మట్టి భారీగా పేరుకుపోవటం వల్ల టిప్పర్ వేగంగా దుసుకువచ్చింది. టిప్పర్ డ్రైవర్ వేగాన్ని కంట్రోల్ చేయకపోవటమే ప్రమాదానికి కారమైనట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.
స్థానికులు, క్షతగాత్రుల వివరాల మేరకు బాపట్ల జిల్లా చినగంజాం నుంచి పర్చూరు, చిలకలూరిపేట మీదుగా హైదరాబాద్ వెళ్లేందుకు మంగళవారం రాత్ర అరవింద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు 40 మంది ప్రయాణికులతో బయలుదేరింది. వీరిలో చినగంజాం, గొనసపూడి, నీలాయపాలెం వారు ఎక్కువగా ఉన్నారు. వీరంతా సార్వత్రిక ఎన్నికల్లో ఓటేసి.. హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన వారే. మంగళవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో చిలకలూరిపేట మండలం అన్నంబట్లవారిపాలెం – పసుమర్రు గ్రామాల మధ్య ఈవూరివారిపాలెం రోడ్డు వద్దకు వచ్చేసరికి ఎదురుగా శరవేగంగా కంకరతో వచ్చిన టిప్పర్ బస్సును ఢీ కొట్టింది. క్షణాల్లో టిప్పర్‌కు మంటలు రేగి.. ఆపై వేగం తీవ్రత దృుఎష్ట్యా బస్సుకు మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో ఐదుగురు సజీవ దహనమవ్వగా.. ఒకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృుఎతి చెందారు. మృుఎతులను బస్సు డ్రైవర్ అంజి, మధ్యప్రదేశ్‌కు చెందిన టిప్పర్ డ్రైవర్ హరిసింగ్, నీలాయపాలెంకు చెందిన కాశీ బ్రహ్మేశ్వరరావు(62), లక్ష్మి(58), శ్రీసాయి(9) గుర్తించారు.

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృుఎతి :** ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృుఎతి చెందారు. నీలాయపాలెంకు చెందిన కాశీ బ్రహ్మేశ్వరరావు(62), ఆయన భార్య లక్ష్మి(58), మనవరాలు శ్రీసాయి(9) దుర్మరణం పాలయ్యారు. క్షతగాత్రులను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.
**తేరుకునేలోపే తెల్లారిన బతుకులు :** ఈ ప్రమాదంలో ట్రావెల్స్ బస్సు చోదకుడు, టిప్పర్ డ్రైవర్‌తో పాటు మరో నలుగురు మృుఎతి చెందారు. 20 మంది వరకు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల ఆర్తనాదాలు, బంధువుల శోకాలతో ఆ ప్రాంతంలో విషాదం మిన్నంటింది. స్థానికులు దుర్ఘటన సమాచారాన్ని 108, పోలీసులకు చేరవేయడంతో హుటాహుటిన వారు ప్రమాద స్థలికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రత దృుఎష్ట్యా చిలకలూరిపేట, యద్దనపూడి, చీరాల, యడ్లపాడు నుంచి 108 వాహనాలను ప్రమాద స్థలికి రప్పించారు. బస్సులో చిక్కుకుపోయిన వారిని బయటకు తీసి 108 వాహనాల్లో 20 మంది క్షతగాత్రులను చిలకలూరిపేట ప్రాంతీయ వైద్యశాలకు, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిలకలూరిపేట నుంచి అగ్నిమాపక శకటం వచ్చి మంటలు ఆర్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. బైపాస్ వర్క్ జరుగుతుండటం, తారు రోడ్డుపై మట్టి భారీగా పేరుకుపోవడం, టిప్పర్ వేగంగా దూసుకురావడం, టిప్పర్ చోదకుడు వేగాన్ని నియంత్రించ లేకపోవడం ప్రమాదానికి కారణమైనట్లు తెలుస్తోంది.
**బస్సుప్రమాద ఘటనపై సీఎం దిగ్భ్రాంతి :** పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద బస్సు ప్రమాదంలో ఆరుగురు మరణించిన ఘటనపై ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సహాయంగా నిలుస్తామన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చిలకలూరి పేట సమీపంలోని పసుమర్రులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు – టిప్పర్ లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది.
**ఆరుగురి మృుఎతి బాధాకరం: చంద్రబాబు నాయుడు**
పసుమర్రు రోడ్డు ప్రమాదంపై టీడీపీ అధినేత చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృుఎతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురి మృుఎతి బాధాకరమన్నారు. క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని చంద్రబాబు కోరారు.
**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పురందేశ్వరి :** రోడ్డు ప్రమాదంపై బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి విచారం వ్యక్తం చేశారు. మృుఎతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.
**మృుఎతుల వివరాలు ఇవే :** అంజి (35) డ్రైవర్, చీరాల, బాపట్ల జిల్లా ఉప్పుగుండూరు కాశీ (65), నీలాయిపాలెం గ్రామం, చిన్నగంజాం మండలం, బాపట్ల జిల్లా. ఉప్పుగుండూరు లక్ష్మి (55), నీలాయిపాలెం గ్రామం, చిన్నగంజాం మండలం, బాపట్ల జిల్లా. ముప్పరాజు ఖ్యాతి సాయిశ్రీ (8), నీలాయిపాలెం గ్రామం, చిన్నగంజాం మండలం, బాపట్ల జిల్లా.
**ఏపీలో రోడ్డు ప్రమాదాలపై పవన్ తీవ్ర దిగ్భ్రాంతి**
అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలపైజనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. రోడ్డు ప్రమాదాలు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించాయని జనసేనాని ఆవేదన వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా పసుమర్రు దగ్గర బస్సు, టిప్పర్ ఢీ కొని అగ్ని జ్వాలలు ఎగసిపడటంతో ఆరుగురు దుర్మరణం పాలవడం దురదృుఎష్టకరమన్నారు. అక్కడ బైపాస్ రోడ్ పనులు సాగుతున్న క్రమంలో తగిన రహదారి భద్రత చర్యలు తీసుకోవడం, వేగ నియంత్ర చర్యలు చేపట్టి ఉంటే ఈ ఘోరం సంభవించి ఉండేది కాదని అన్నారు. అలాగే డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఊడిమూడి దగ్గర ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో నలుగురు జట్టు కూలీలు మృుఎత్యువాతపడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృుఎతుల కుటుంబాలకు పవన్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రహదారి ప్రమాదాల్లో మృుఎతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జనసేనాని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు.



# డీజీపీ, ఇంటెలిజెన్స్ ఏడీజీలతో సీఎస్ జవహర్‌రెడ్డి అత్యవసర భేటీ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : సచివాలయంలో డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, ఇంటెలిజెన్స్ ఏడీజీ కుమార్ విశ్వజిత్‌లతో సీఎస్ జవహర్‌రెడ్డి భేటీ అయ్యారు. ఎన్నికల అనంతరం హింసాత్మక ఘటనలపై ఈసీ సీరియస్ కావటంతో అధికారులు అత్యవసరంగా సమావేశమయ్యారు. గురువారం ఈసీ వద్ద వివరణ ఇచ్చేందుకు సీఎస్, డీజీపీలు ఢిల్లీ వెళ్లనున్నారు. ఎన్నికల్లో హింసాత్మక ఘటనలు జరిగేలా పాలనా వ్యవస్థ విఫలం కావడానికి కారణాలేమిటని ఈసీ ప్రశ్నించింది. ఘటనలకు బాధ్యులు ఎవరు? నివారణ చర్యలు ఏం తీసుకున్నారని సీఎస్, డీజీపీలను ఈసీ వివరణ కోరింది. ఈ అంశాలపై చర్చించేందుకు డీజీపీ, సీఎస్, ఇంటెలిజెన్స్ ఏడీజీలు అత్యవసరంగా భేటీ అయ్యారు.

## బస్సు ప్రమాద ఘటనపై హెూం మంత్రి దిగ్భ్రాంతి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద బస్సు ప్రమాదంలో ఆరుగురు మరణించిన ఘటనపై హోంమంత్రి తానేటి వనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృుఎతి చెందిన వారి కుటుంబాలకు హోంమంత్రి ప్రగాడ సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ మేరకు యర్నగూడెంలోని హోం మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. చిలకలూరి పేట సమీపంలోని పసుమర్రు వద్ద హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టిప్పర్ లారీ ఢీకొట్టడంతో మృుఎతి చెందారన్న వార్త తెలియగానే తన మనసును కలిచి వేసిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమిష్టి కృషితో విజయం సాధ్యం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : కార్యకర్తల ఆధారిత పార్టీ బిజెపి మాత్రమే నని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. పార్టీ పటిష్టత లో విస్తారక్ ల పాత్ర ప్రశంసనీయం అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం లో విస్తారక్ ల సమీక్షా సమావేశం లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఎన్నికల పని యోజన లో విస్తారక్ లు పార్టీ కి అందించిన సేవలు మరువలేనివని, విస్తారక్ ల ను వ్యక్తి గతంగా అభినందించారు. విస్తారక్ రాష్ట్ర ప్రముక్ ఉన్ని కృుఎష్ణన్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్య నారాయణ రాజు, బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ తదితరులు సమావేశంలో మాట్లాడారు.

# జూన్ 4 వరకు ఏం చేయలేం



తిరుపతి... పద్మావతి యూనివర్శిటీలో చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పులవర్తి నానిపై జరిగిన హత్యాయత్నం కాక రేపుతోంది. గంటలో నిందితులను అరెస్టు చేస్తామన్న ఎస్పీ ఇప్పుడు చేతులు ఎత్తేశారని నాని భార్య సుధారెడ్డి ఆరోపించారు. నాల్గో తేదీ వరకు ఓపిక పట్టాలని తమకు సలహా ఇస్తున్నారని అన్నారు. తమ ప్రాణాలు ఎలా రక్షించుకోవాలో తమకు తెలుసనని... పోలీసులకే చంద్రగిరిలో రక్షణ లేదని అన్నారు. సాక్ష్యాధారాలు ఇచ్చినా నానిపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయలేకపోయిన పోలీసులు ప్రివెంటివ్ అరెస్టు పేరుతో తమ వారిని అరెస్టు చేశారని సుధారెడ్డి వాపోయారు. వారి అరెస్టును నిరసిస్తూ తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. తమ వారిని విడిచిపెట్టాల్సిందేనంటూ డిమాండ్ చేశారు. ఈ ధర్నా వద్ద మీడియాతో మాట్లాడిన ఆమె పోలీసులుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మమ్మల్ని మేం ఎలా రక్షించుకోవాలో మాకు తెలుసు. పోలీసులపై దాడి చేసినా పట్టించుకోవడం లేదు. నాల్గో తేదీ వరకు ఏం చేయలేమని గులాంగిరి చేస్తామని ఎస్పీ చెబుతున్నారు. నాల్గో తేదీ తర్వాత చెవిరెడ్డి పని పడతానని చెబుతున్నారు. నాల్గో తేదీ తర్వాత మీరు ఏమైనా చేసుకోండి ముందు మీ వాళ్లపై జరుగుతున్న దాడులను ఆపండి. అని సుధారెడ్డి ఫైర్ అయ్యారు. ఒక సెకన్ లేట్ అయినా, సెక్యూరిటీ ధరణి లేకపోయినా నాని ప్రాణాలతో దక్కేవాళ్లు కాదు. చిన్న పిల్లాడిని కాపాడినట్టు నానిని కాపాడారు. వైసీపీ వాళ్లు దాడి చేసిన ఆధారాలు పోలీసులకు ఇచ్చాం. ఎస్పీ నిన్న డైలాగ్ కొట్టారు. గంట, ఐదు గంటలు, రోజు గడిచినా ఇంత వరకు ఎవర్నీ అరెస్టు చేయలేదు. మా వాళ్లను ప్రివెంటివ్ అరెస్టు అని స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారు. దానికి వ్యతిరేకంగా మేం ఇక్కడ వచ్చి కూర్చున్నాం. నాల్గో తేదీ వరకు ఎస్పీకి బయమంటా ఎవర్నీ టచ్ చేయలేడంటా నాల్గో తేదీ తర్వాత చెవిరెడ్డిని కొడతాడంతా అప్పటి వరకు మేం కామ్‌గా ఉండాలని చెబుతున్నారు. చెవిరెడ్డిని కొడతావో చంపుకుంటావో నీ ఇష్టం కానీ మాకు మాత్రం న్యాయం కావాలి. ఆధారాలు ఇచ్చాం. అరెస్టు చెయ్. దాడి చేసిన వారి వీడియో ఫుటేజ్ ఇస్తే ఒక్కడ్ని కూడా అరెస్టు చేయలేదు. ఇన్న ఆధారాలు ఇచ్చినా వారిని అరెస్టు చేయకపోతే ఇక ప్రజాస్వామ్యం ఎందుకు. ఎస్పీ గారిని కూడా రేవు కొడతారు. మేం వచ్చి కాపాడుకుంటాం. భయం అంటున్నారు. మీకు మీ ఫ్యామిలీకి ఆపద ఉంది అని చెబితే మేం కాపాడుకుంటాం. అని సుధారెడ్డి పోలీసులపై విమర్శలు చేశారు

## స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంల భద్రతపై తెదేపా ఆందోళన

అమరావతి: స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంల భద్రతపై రాష్ట్ర ఎన్నిల ప్రధానాధికారి ఎంకే మీనాకు పొన్నూరు తెదేపా అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర ఫిర్యాదు చేశారు. ఈనెల 14న నాగార్జున వర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ వద్ద సీఎం భద్రతా సిబ్బంది భేటీ అయ్యారని తెలిపారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భేటీ కావడం నిబంధనలకు విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమావేశంలో సిద్ధం పోస్టర్‌ను ప్రదర్శించారని, వైకాపా నేతలు కూడా పాల్గొన్నారని వివరించారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత పెంచాలని కోరారు. ఓటమి భయంతో వైకాపా కుట్రలకు పాల్పడే అవకాశముందన్నారు.

# తాడిపత్రిలో 144 సెక్షన్

● వేర్వేరు ప్రాంతాలకు జేసీ ప్రభాకర్, పెద్దారెడ్డి తరలింపు
● గత రెండు రోజులుగా జరుగుతున్న ఘర్షణలు
● బుధవారం నేతల నివాసాల వద్ద ఉన్న కార్యకర్తలపై పోలీసుల లాఠీఛార్జి



తాడిపత్రి: అనంతపురం జిల్లా తాడిపత్రిలో పోలీసులు లాఠీఛార్జి చేశారు. గత రెండు రోజులుగా జరుగుతున్న ఘర్షణల నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసాల వద్ద ఉన్న కార్యకర్తలను పోలీసులు లాఠీఛార్జి చేసి అదుపులోకి తీసుకున్నారు.
లాఠీఛార్జిలో జేసీ ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో పనిచేసే దివ్యాంగుడు కిరణ్‌కుమార్, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. గతంలో వైకాపాకు అనుకూలంగా పనిచేసిన డీఎస్పీ చైతన్య ఆధ్వర్యంలో ఈ లాఠీఛార్జి జరగడం గమనార్హం. ఎలాంటి గొడవలు జరగకుండా జేసీ ప్రభాకర్ రెడ్డి, పెద్దారెడ్డిని వేర్వేరు ప్రాంతాలకు తరలించారు. ఇరు పార్టీల కార్యకర్తలు తాడిపత్రి పట్టణంలోకి రాకుండా పోలీసులు దారులన్నీ మూసివేశారు. 144 సెక్షన్ విధించి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాత్ర ఒంటిగంటకు డీఎస్పీ చైతన్య పిలుస్తున్నారని చెప్పి ముగ్గురు స్పెషల్ పార్టీ పోలీసులు వచ్చారని లాఠీఛార్జిలో గాయపడిన దివ్యాంగుడు కిరణ్ తెలిపారు. పోలీసులు పిలవగానే వారితో పాటు వెళ్లా. అప్పటికే మావాళ్లందరినీ గ్రౌండ్‌లో కొట్టి బస్సు ఎక్కిస్తున్నారు. నేను బస్సు ఎక్కడానికి వెళ్తున్న సమయంలో డీఎస్పీతో పాటు పోలీసులంతా కలిసి కొట్టారు. దాడి చేస్తుంటే చేతులు విరిగాయని చెప్పా. బస్సు ఎక్కాలని పరుష పదజాలంతో దూషించారు. బస్సు దిగగానే టౌన్ సీఐ నన్ను చూసి దెబ్బలు ఎలా తగిలాయని ప్రశ్నించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి వదిలిపెట్టారు అని బాధితుడు కిరణ్ వివరించారు

# అఖిలప్రియ బాడీగార్డుపై మర్డర్ ప్లాన్

● నంద్యాలలో అర్ధరాత్రి జరిగిన ఘటన ● కారుతో ఢీ కొట్టి చంపే ప్రయత్నం ● టీడీపీ నేత ఏవీ సుబ్బారెడ్డి వర్గీయులేనని అనుమానం ● ఆసుపత్రిలో తీవ్రంగా గాయపడిన బాడీగార్డు నిఖిల్ చేరిక




నంద్యాల : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఫ్యాక్షన్ కక్షలు మళ్లీ మొదలయ్యాయా? అవుననే అంటున్నారు అక్కడి ప్రజలు. ఎన్నికల పోలింగ్ తర్వాత ప్రశాంతంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా భూమా అఖిలప్రియ బాడీగార్డుపై మర్డర్ ప్లాన్ జరిగింది. దీని వెనుక ఎవరున్నారు? రాజకీయ ప్రత్యర్థులా? లేక ఫ్యాక్షన్ కక్షలా? ఇలా రకరకాల ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. అసలేం జరిగిందంటే.. మంగళవారం అర్ధరాత్రి నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో టీడీపీ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ బాడీగార్డు నిఖిల్ రోడ్డుపై ఓ వ్యక్తితో మాట్లాడుతున్నాడు. మాటల తర్వాత పక్కకు వస్తున్న సమయంలో వేగంగా వచ్చిన కారు అతడ్ని హిట్ కొట్టింది. కారు వేగానికి నిఖిల్ పైకి వెళ్లి కిందపడ్డాడు. ఈలోగా కారు ముందుకు వెళ్లి ఆగింది. అందులో నుంచి ముగ్గురు వ్యక్తులు దిగి ఆయన్ని వెంటాడారు. చివరకు నిఖిల్ వీధిలోకి పారిపోవడంతో ఆ వ్యక్తులు అక్కడి నుంచి కారులో పరారయ్యారు.
తీవ్రంగా గాయపడిన నిఖిల్‌ను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తోటి వ్యక్తి తరలించాడు. వెంటనే భూమా ఫ్యామిలీకి సమాచారం ఇచ్చారు. ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. అయినా పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు చెబుతున్నమాట.
ఈ ఘటన వెనుక ఎవరు ఉన్నారనేది మిస్టరీగా మారింది. కారులో వచ్చిన వ్యక్తులెవరు? అర్ధరాత్రి ఆ సమయంలో నిఖిల్ రోడ్డుపై ఉన్నట్లు ప్రత్యర్థులకు ఎవరు సమాచారం ఇచ్చారు? ఇలా రకరకాల ప్రశ్నలు పోలీసులను వెంటాడుతున్నాయి. ఆరునెలల కిందట టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నంద్యాలలో యువగళం పేరిట పాదయాత్ర చేపట్టారు. ఆ సమయంలో టీడీపీ నేత ఏవీ సుబ్బారెడ్డిపై నిఖిల్ దాడి చేశాడు. ఆ నేపథ్యంలోనే ఆయన వర్గీయులు తిరిగి దాడికి పాల్పడినట్టు అక్కడి ప్రజలు భావిస్తున్నారు. తాజా ఘటనతో నేతల ఇళ్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కారు, వ్యక్తుల వివరాలు సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# ఏపీ ఈ-ఏపీసెట్ ఎంట్రన్స్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

● నేటి నుండి 23 వరకు ఈఏపీసెట్-2024 ఎంట్రన్స్ పరీక్షల నిర్వహణ ● నిమిషం ఆలస్యమైనా అనుమతించరు ● 49 రీజనల్ సెంటర్స్‌లో 142 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు ● హైదరాబాద్‌లో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు ● నంద్యాలలో 2 పరీక్ష కేంద్రాలు మార్పు ● పరీక్ష హాల్‌లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు నిషిద్ధం ● ఈ ఏడాది రికార్డు స్థాయిలో 3,61,640 మంది దరఖాస్తు ● దరఖాస్తు చేసుకున్న వారిలో బాలురు 1,80,104, బాలికలు 1,81,536 మంది

అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ ఈఏపీసెట్–2024 ఎంట్రన్స్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రా రెడ్డి అన్నారు. బుధవారం మంగళగిరిలోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఏపీ ఈఏపీసెట్–2024 కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె. హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 49 రిజనల్ సెంటర్ల పరిధిలో ఎంపిక చేసిన 142 సెంటర్లలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్–2024(ఈఏపీసెట్) పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 3,61,640 (బాలురు 1,80,104– బాలికలు1,81,536) మంది అభ్యర్థులు ఏపీ ఈఏపీసెట్–2024 కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది 22,901 మంది ఎంట్రన్స్ పరీక్షకు అధికంగా దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాద్ లో కూడా రెండు సెంటర్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13నుండి నిర్వహించాల్సిన ప్రవేశ పరీక్షలు ఈ నెల 16 నుండి 23 వరకు రోజుకు రెండు సెషన్స్ లో ఎంట్రన్స్ పరీక్షలు ఆన్ లైన్ బేస్డ్ (కంప్యూటర్ ద్వారా) పద్ధతిలో నిర్వహిస్తున్నామన్నారు. బైపీసీ విద్యార్థులకు ఈ నెల 16,17 తేదీల్లో 4 సెషన్స్ లో, ఎంపీసీ విద్యార్థులకు ఈ నెల 18 నుండి 23 వరకు 9 సెషన్స్ లో నిర్వహిస్తున్నామని వివరించారు. రోజుకు రెండు సెషన్స్ లో నిర్వహించే పరీక్షల్లో భాగంగా ఉదయం 9 నుండి 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు రెండో సెషన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. గతేడాది మధ్యాహ్నం సెషన్ 3 నుండి 6 గంటల వరకు ఉండేదని ఈ ఏడాది అరగంట ముందుగా అనగా మధ్యాహ్నం 2.30 గంటల నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్, ఒక గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ప్రతి హాల్ టికెట్ వెనుక భాగంలో సెంటర్ రూట్ మ్యాప్ ను ముద్రించడం కూడా జరిగిందన్నారు.
**నిమిషం ఆలస్యమైనా అనుమతించం :** ఏపీ ఈఏపీసెట్ –2024 ఎంట్రన్స్ పరీక్షకు నిమిషం ఆలస్యమైనా అనుమతించమని, విద్యార్థులు ఈ విషయం గమనించాలని కోరారు. కావున పరీక్షా కేంద్రం వద్దకు అభ్యర్థులు కనీసం గంట ముందు చేరుకోవాలని సూచించారు. పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్, బ్లూ టూత్, కాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎంట్రన్స్ పరీక్షల నిర్వహణకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని, అలాగే ఆర్టీసీ అధికారులతో చర్చించి సెంటర్ల వద్దకు బస్సులు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అంతే కాకుండా ప్రతి కేంద్రం వద్ద ప్రాథమిక వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని అన్ని జిల్లాల డిఎంహెచ్వోలకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. నంద్యాల పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసకున్న విద్యార్థులు తమకు కేటాయించిన సెంటర్ల మార్పును గమనించాలని కె. హేమచంద్రారెడ్డి కోరారు. ఎన్నికల ఈవీఎంల స్ట్రాంగ్ రూంలుగా ఆర్జీఎంఐటీ, శాంతారామ్ ఇంజనీరింగ్ కాలేజీలను నంద్యాల కలెక్టర్ గుర్తించటం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా సెంటర్ అభ్యర్థుల కోసం శ్రీ రామకృుఎష్ణ డిగ్రీ కాలేజీ, శ్రీ రామకృుఎష్ణ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ, ఎస్ వి ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ (3 సెంటర్లను) కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత సెంటర్ అభ్యర్థులు ఈ విషయాన్ని గుర్తించాలని, తమ వంతుగా ఆయా సెంటర్ల మార్పు పై ఈమెయిల్, ఫోన్, ఎస్ ఎం ఎస్ ల ద్వారా సమాచారం అందించామన్నారు. నంద్యాల లో సెంటర్లు ఎంచుకున్న అభ్యర్థులు మరోసారి తమ హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. సందేహాల నివృుఎత్తికి హెల్ప్ లైన్ (08842359599, 08842342499) ఏర్పాటు చేశామని హేమచంద్రా రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో జెన్టీయుకే వైస్ ఛాన్సలర్ ప్రొ. జివిఆర్ ప్రసాద రాజు, ఏపీఎస్‌సిహెచ్‌ఈ వైస్ ఛైర్మన్ కె. రామ మోహన రావు, ఏపీఎస్ సిహెచ్‌ఈ వైస్ ఛైర్ పర్సన్ పి. ఉమామహేశ్వరీదేవి, ఏపీఎస్‌సిహెచ్‌ఈ సెక్రటరీ వై. నజీర్ అహ్మద్, ఏపీఎస్‌సిహెచ్‌ఈ ప్రత్యేక అధికారి ఎం. సుధీర్ రెడ్డి, ఏపీఎస్‌సిహెచ్‌ఈ అసిస్టెంట్ ప్రత్యేక అధికారి జి. మాధవి, ఏపీఎస్‌సిహెచ్‌ఈ అకడమిక్ అధికారి ఎస్. చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రాపై వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా అక్రమాలపై వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. టీడీపీ నేతలతో కుమ్మక్కై తెరవెనుక కథ నడిపినట్టు దీపక్ మిశ్రాపై ఆరోపణలు ఉన్నాయి. డీజీపి హరీష్ కుమార్ గుప్తా, ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదులు చేసింది. పోలింగ్ రోజు టీడీపీ కూటమికి మద్దతుగా వ్యవహరించాలని పోలీసు అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చినట్లు ఫిర్యాదులో వైఎస్సార్‌సీపీ నేతలు పేర్కొన్నారు. పోలింగ్ కు మూడు రోజుల ముందు విజయవాడలో టీడీపీ నేత విష్ణువర్ధనరావు ఇచ్చిన పార్టీకి దీపక్ మిశ్రా హాజరైనట్లు గుర్తించారు. ఆ తర్వాత నుండి భారీగా పోలీసు అధికారుల మార్పులు జరగటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మాచర్ల, గురజాలలో రాత్రికి రాత సీఐలు, ఎస్ఐలను మార్చేశారు. చివరికి సీఎం జగన్ పై జరిగిన హత్యాయత్నం కేసులో కూడా జోక్యం చేసుకున్నట్లు వైఎస్సార్‌సీపీ చెబుతోంది. ఆ మేరకు ఆధారాలు కూడా ఉన్నాయని వైసీపి నేతలు తెలిపారు. కేసులోని ఏ 2 నిందితుడిని అరెస్టు చేయవద్దని విచారణ అధికారిపై ఒత్తిడి తెచ్చినట్లు వైఎస్సార్‌సీపీ పేర్కొంది. ఆధారాలను సేకరించి డీజీపి, ఈసీలకు వైఎస్సార్‌సీపీ నేతలు ఫిర్యాదు చేశారు.

AU SMALL FINANCE BANK | బ్రాంచ్ చిరునామా మార్పు కొరకు బహిరంగ ప్రకటన

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్) కింది బ్రాంచ్ చిరునామా మారిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. బ్రాంచ్‌లో ప్రస్తుతం నిర్వహించబడుతున్న అన్ని ఖాతాలు/లావాదేవీలు అలాగే ఉంటాయి. లొకేషన్ యొక్క పాత మరియు కొత్త చిరునామా యొక్క వివరాలు అలాగే మార్పు యొక్క ప్రభావవంతమైన తేదీతో అనుబంధం-Aగా నోటీసుతో జతచేయబడింది. కస్టమర్లు బ్రాంచ్ మేనేజర్‌ని సంప్రదించవలసిందిగా అభ్యర్థించబడింది/వారి లావాదేవీల యొక్క కొత్త లొకేషన్‌ను సందర్శించండి.
మరింత సమాచారం కోసం, దయచేసి మమ్మల్ని సందర్శించండి లేదా క్రింది బ్రాంచ్ మేనేజర్‌ని సంప్రదించండి. ఈ నోటీసుతో అనుబంధించబడిన అనుబంధం-Aలో బ్రాంచ్ మేనేజర్ యొక్క సంప్రదింపు నంబర్ అందించబడింది. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్).

"Annexure-A"

| No. | బ్రాంచ్ | రాష్ట్రం | చిరునామా మార్పు కొరకు అమలు తేదీ | పాత చిరునామా | క్రొత్త చిరునామా | సంప్రదించ వలసిన నెం. |
|---|---|---|---|---|---|---|
| 1. | నంద్యాల - 10632 | ఆంధ్ర ప్రదేశ్ | 11/5/2024 | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫైనాన్స్ యూనిట్) 1వ అంతస్తు, డో.నం. 2/418-ఎ1, ఆత్మకూర్ రోడ్, రెవెన్యూ వార్డ్ నెం. 2, నంద్యాల-518501 | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫైనాన్స్ యూనిట్) 1వ అంతస్తు, డో.నం. 25/684-223-1ఎ, ప్లాట్ - 81, వార్డ్ - 25, పద్మావతి నగర్, నంద్యాల, నంద్యాల- 518501 | 9703926246 |

# మన జీవితాలలో కాంతిని నింపే "లేజర్లు"

మన జీవితంతో కాంతి ప్రత్యక్షంగా పరోక్షంగా విడదీయరాని విధంగా మన జీవితాల్లో పెనవేసుకుపోయింది. కాంతి లేకుంటే జీవమే లేదు. ప్రాణులకు ఆహారమే ఉండదు. కాంతి సమక్షంలో మొక్కలు కిరణజన్య సంయోగక్రియ ద్వారా తయారుచేసిన ఆహారాన్నే సకల జీవులు తీసుకొని మనుగడను సాగిస్తున్నాయి. తెల్లవారితే మనం ఉపయోగించే మొబైల్ ఫోన్లలో మాటలు , ఇంటర్నెట్లో సమాచారం ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (ఒ.ఎఫ్.సి)లో కాంతి రూపంలో బదిలీ జరుగుతుందంటే చాలా ఆశ్చర్యంగా ఉంది కదా. నేడు సమాచార, సాంకేతిక, వైద్య రంగాల ఉపకరణాలు కాంతిని వినియోగించే పనిచేస్తున్నాయి. ఎక్కడ వెలుగు ఉంటుందో అక్కడ తరచుగా సమృద్ధిగా జీవం ఉంటుంది. కాంతి మానవాళికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది ప్రపంచాన్ని చూడడానికి అర్థం చేసుకోవడానికి ఒక లెన్స్ లాంటిది. అటువంటి కాంతికి కూడా ఒక అంతర్జాతీయ దినోత్సవం ఉంది. దీనిని ప్రతీ సంవత్సరం మే 16 వ తేదీన జరుపుకుంటారు. 1954 వ సంవత్సరంలో చార్లెస్ టౌన్స్, ఆర్థర్ లియోనార్డ్ షావ్లో అనే ఇద్దరు శాస్త్రవేత్తలు రూపొందించిన సిద్ధాంతం ఆధారంగా మొదటి లేజర్ పరికరాన్ని 1960 మే నెల 16 వ తేదీ నాడు హ్యూస్ రీసెర్చ్ లాబొరేటరీస్లో థియోడర్ మైమన్ అనే శాస్త్రవేత్త మొదటి సారిగా ప్రదర్శించాడు. దానిని పురస్కరించుకొని 2018సం. నుండి ప్రతీ యేడాది మే 16 నాడు అంతర్జాతీయ కాంతి దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తుంది. ఇది యునెస్కో యొక్క ఇంటర్నేషనల్ బేసిక్ సైన్స్ ప్రోగ్రామ్ ద్వారా నిర్వహించబడుతుంది. " మన జీవితాల్లో వెలుగు - లైట్ ఇన్ అవర్ లైవ్స్ " అనే నినాదంతో ఈసంవత్సరం జరుపుతున్నారు. 19 జనవరి 2015న ప్యారిస్లోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో "అంతర్జాతీయ కాంతి దినోత్సవం" జరుపుకోవాలని తీర్మానించారు. యునెస్కో ఎగ్జిక్యూటివ్ బోర్డ్ 19 సెప్టెంబర్ 2016న అంతర్జాతీయ కాంతి దినోత్సవం అనే భావనకు మద్దతు ఇచ్చే తీర్మానాన్ని ఆమోదించింది. 2018 సం. నుండి జరపాలని నిర్ణయించారు. మన ప్రపంచాన్ని ఆకృతి చేయడంలో భవిష్యత్ ఆవిష్కరణలను ప్రేరేపించడంలో దాని ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూనే మన జీవితంలో కాంతి పోషించే ముఖ్యమైన పాత్ర గురించి అవగాహన పెంచుకోవడానికి ఇది అవకాశాన్ని అందిస్తుంది. మన ప్రపంచాన్ని రూపొందించడంలో కళలు, సంస్కృతి, విద్య, వైద్యం, కమ్యూనికేషన్స్, సైన్స్ స్థిరమైన అభివృద్ధి వంటి రంగాలలో భవిష్యత్ ఆవిష్కరణలను ప్రేరేపించడంలో కాంతి పాత్రను హైలైట్ చేయడానికి ఈ రోజు గుర్తించబడింది. కాంతి సాంకేతికతలు దైనందిన జీవితాన్ని మెరుగుపరిచే మార్గాలను అన్వేషించడానికి, కాంతి శాస్త్రం ఆరోగ్య సంరక్షణలో తెచ్చే మార్పు పురోగతిని తెలుసుకోడానికి, మన పర్యావరణ వ్యవస్థను కాంతి యేవిధంగా కాలుష్యం చేస్తోంది.. దీనిని ఎలా ఆపాలి? లాంటి అనేక విషయాలను జాతీయ అంతర్జాతీయ సభలు సమావేశాలలో చర్చిస్తారు. లేసర్ (ఎల్ఎయస్ఇఆర్) అనునది ఒక సంక్షిప్తపదం. లేజర్ ప్రత్యేక లక్షణాలు ఉన్న కాంతి కిరణాలు. తెలుగులో కాంతి ఉత్తేజిత ఉద్గారం అంటారు. సాధారణ కాంతికి లేజర్లకు ఉన్న తేడా వీటికి సంబద్ధత, దిశనీయత, ఏకవర్ణీయత, తీవ్రత ప్రత్యేకంగా ఉంటాయి. వీటిని కనిపెట్టిన తరువాత విజ్ఞానశాస్త్రం కొత్త పుంతలు, నూతన పోకడలతో ముందుకు దూసుకు పోయింది. మార్టులలో వస్తువుల ధరలు లెక్కించడానికి స్కానర్లు ఉపయోగించడం చూస్తూ ఉంటాం. కానీ మనకు తెలియని విషయేమిటంటే ఈ పరికరాలలో లేజర్ టెక్నాలజీ ఉపయోగిస్తారని. ప్రస్తుతము లేజర్లు కోట్ల రూపాయల పరిశ్రమగా అవతరించాయి. ఎలక్ట్రానిక్స్ పరికరాలకు, కంప్యూటర్లకు గుండెకాయ లాంటి "చిప్" లను తయారీలో కీలకపాత్ర వహిస్తాయి. లేసర్లు సీడీలు, డీవీడీలలో సమాచారాన్ని చదవడము రాయడము చేస్తాయి. బార్ కోడ్ రీడింగ్, సాధారణ ప్రింటర్లతో సహా త్రీడీ ప్రింటర్స్, పాయింటర్లలోనూ వాడుతారు. లోహాలను కోయడానికి, ఇంకా వైద్యము, సైనికావసరాలు, ఇంజనీరింగ్ లలో అంతరిక్ష విజ్ఞానమలో కృత్రిమ ఉపగ్రహాల ఎత్తు వాటి స్థానాలును ఖచ్చితంగా కొలవడానికి, ఇతర గ్రహాల పరిభ్రమణ దిశలు తెలుసుకోడానికి అంతరిక్ష రంగంలోనూ, రక్షణ రంగంలో రాడార్లలోను, శత్రుదేశాల యుద్ధ విమానాలను, ట్యాంకులను, క్షిపణులను దూరం నుండే పేల్చి వేసే సాధనాల అంతర్గత నిర్మాణాలలో లేజర్లు కలిగివుంటాయి. డెనిమ్ జీన్స్ వంటి వాటిని తయారు చేయడానికి వస్త్రం ముక్కలను చేతులతో కత్తిరించకుండా రోబోట్ గైడెడ్ లేజర్లుపయోగించి కత్తిరిస్తారు. లేజర్ ద్వారా అనేక శస్త్రచికిత్సలు చేస్తుంటారని మనం వాణిజ్య ప్రకటనలలో చూస్తూ ఉంటాం. కార్బన్ డయాక్సైడ్ లేజర్లు చర్మం యొక్క ఉపరితలం నుండి చాలా సన్నని పొరను తొలగించగలవు. అందుకే సినిమా స్టార్లు ముఖం మీద ముడతలు తగ్గడానికి లేజర్ ట్రీట్మెంట్ తీసుకుంటారు. లేజర్లు కణజాలంలోకి లోతుగా చొచ్చు కుపోతాయి. కేన్సర్ కణితులవ్యాప్తిని తగ్గించడం లేదా తొలగించడంలో వీటిని వినియోగిస్తారు. కొన్ని రకాల శోషరస నాళాలను మూసివేయడానికి, లెప్రిస్కాపిక్ సర్జరీలు చేయడానికి, శస్త్ర చికిత్స లేకుండా మూత్రపిండాల్లో రాళ్లను పేల్చి తొలగించడానికి, శరీరంలో ముడతలు తగ్గించడానికి లేజర్లు ఉపయోగపడతాయి. మానవ డియన్ఎ లను పరిశీలించి విశ్లేషించడానికి, మహిళల్లో ముఖం మీద అవాంఛిత రోమాలు తొలగించేపరికరాలలో లేజర్లు ఇమిడి ఉంటాయి. రక్షణ రంగంలో రాడార్లలోను, శత్రుదేశాల యుద్ధ విమానాలను, ట్యాంకులను, క్షిపణులను దూరం నుండే పేల్చి వేయడానికి ఈ కిరణాలు ఉపయోగపడతాయి.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# గుడివాడ, గన్నవరంలలో ఏం జరుగుతోంది?

**● వరుస ఘటనలతో అందరి దృష్టిని ఆకర్షించిన నియోజకవర్గాలు ● ఎప్పుడూ దూకుడు ప్రదర్శించే ఆ ఇద్దరిలో పోలింగ్ రోజున ఆ స్పీడ్ ఏదీ? ● ఓటింగ్ సరళని పరిశీలించి, తమ పార్టీ శ్రేణులను కలవని తీరు ● కొడాలి గ్యాంగ్ ఆరాచకాలతో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్న అభిప్రాయం ● గన్నవరం నియోజకవర్గంలో ఎలక్షన్ వన్ సైడ్గా జరిగిందా?**

బి.వెంకటరమణ
94407 40015

ఉమ్మడి కృష్ణా జిల్లాలో అందరి దృష్టిని ఆకర్షించిన నియోజకవర్గాల్లో గుడివాడ, గన్నవరం ముందు వరుసలో ఉంటాయి. యావత్తు రాష్ట్రవాసులు కూడా ఆ సెగ్మెంట్ల వైపు ఆసక్తిగా చూశారు. ప్రత్యర్థులను ఎంత మాట అనడానికి అయినా వెనుకాడని కొడాలి నాని, వల్లభనేని వంశీలు అక్కడ నుంచి పోటీలో ఉండటమే అందుకు కారణం. తన మన బేధం లేకుండా ఎవరిపైనానే విరుచుకుపడుతూ.. ఎప్పుడూ దూకుడు ప్రదర్శించే ఆ ఇద్దరిలో పోలింగ్ రోజున ఆ స్పీడ్ కనిపించలేదు. మరీ ముఖ్యంగా వల్లభనేని పోల్ మేనేజ్మెంట్పై దృష్టి పెట్టకుండా సెల్ఫ్ డిఫెన్స్లో పడ్డట్లు కనిపించారు. అదే ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది. పోలింగ్ రోజున వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుడివాడ వైసీపీ అభ్యర్థి కొడాలి నాని వ్యవహరించిన తీరు ఇప్పుడు ఆ నియోజకవర్గంలో చర్చానీయాంశంగా మారింది. పార్టీలో ఎప్పుడూ అవసరమైన దానికంటే దూకుడు ప్రదర్శిస్తూ, అన్నీ తానై వ్యవహరించే కొడాలి నాని పోలింగ్ రోజు చివరి గంటల వరకు కనిపించకుండా పోయారు. సాధారణంగా పోటీ చేసే ఏ పార్టీ అభ్యర్థయినా నియోజకవర్గంలో తమ పార్టీ శ్రేణులను, అభిమానులు కలుస్తూ ఓటింగ్ సరళని పరిశీలిస్తుంటారు. కార్యకర్తలందరూ ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ పోల్ మేనేజ్మెంట్పై దృష్టి పెడతారు. కాని ఓట్ల పండుగ నాడు కొడాలి నాని ఉదయం నుంచి ఇంటికే పరిమితమయ్యారు . టీడీపీలో 2 సార్లు గుడివాడ ఎమ్మెల్యేగా గెలిచిన నాని, తర్వాత వైసీపీ నుంచి మరో రెండు సార్లు గెలిచి రెండున్నరేళు మంత్రిగా కూడా పనిచేశారు. వైసీపీలో చేరిన నాటి నుంచి టీడీపీ పార్టీతో పాటు చంద్రబాబు, లోకేష్లపై అభ్యంతకర పదజాలంతో విరుచుకుపడటమే పనిగా పెట్టుకున్నారు. దానికి తోడు ఆయనపై ఉన్న ఆరోపణలు, ఆయన గ్యాంగ్ ఆరాచకాలతో నియోజకవర్గంలో ఆయనపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్న అభిప్రాయం వ్యక్తమైంది. మరోవైపు టీడీపీ నుంచి ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము ఆయనకు ఈ సారి బలమైన ప్రత్యర్థిగా మారారు. ఆ క్రమంలో గుడివాడ నుంచి అయిదో సారి గెలవడం అంత ఈజీ కాదన్న భావనతోనే ఆయన ప్రజలకు ముఖం చాటేసారన్న ప్రచారం జరిగింది. అయితే సాయంత్రానికి గడప దాటిన మాజీ మంత్రి కుటుంబ సమేతంగా వెళ్లి ఓటు వేశారు. ఎన్నికల్లో పోటీ చేసిన నాయకుడు, కనీసం పోలింగ్ బూత్ల పరిశీలన కూడా చేయకపోవడంతో అప్పటి వరకు తలో మాట అనుకున్నారు. అయితే ఓటింగ్ సమయంలో కూడా కొడాలి నాని తన సహజశైలికి భిన్నంగా ముభావంగా వ్యవహరించడంతో రకరకాల చర్చలు తెరమీదకొస్తున్నాయి.

మరోవైపు గన్నవరం నియోజకవర్గంలో ఎలక్షన్ వన్ సైడ్గా జరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. జగన్కు జై కొట్టిన వల్లభనేని వంశీ ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీలో నిలిచారు. అప్పట్లో మంత్రిగా ఉన్న కొడాలి నాని వెంట బెట్టుకుని వెళ్లి మరీ వంశీతో జగన్కు జై కొట్టించారు. 2014లో గన్నవరంలో టీడీపీ తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన వంశీ.. అప్పట్లో అధికారంలోకి రావడంతో పార్టీలోనే కొనసాగారు. గత ఎన్నికల్లో టీడీపీ అధికారానికి దూరమవ్వడంతో ఎమ్మెల్యే గెలిచిన ఆయన కొద్దికాలానికే పార్టీకి దూరమయ్యారు. ఏవో తన స్వప్రయోజనాలు కోసం పార్టీ మారారని అనుకుంటే తనకు రాజకీయభిక్ష పెట్టిన చంద్రబాబుపై పర్సనల్ విమర్శలతో వివాదాలకు కారణమయ్యారు. దాంతో గన్నవరం టీడీపీ కేడర్ అంతా ఆయనకు దూరం జరిగింది. మరో వైపు వైసీపీ నుంచి గత రెండు సార్లు వంశీ చేతిలో ఓడిపోయిన దుట్టా రాంచంద్రరావు, యార్లగడ్డ వెంకట్రావులు ఆయనకు రాజకీయ శత్రువులయ్యారు. ఆ ఇద్దరు స్థానికంగా బలమైన నేతలే కావడంతో వైసీపీలో సైతం వంశీకి వ్యతిరేక వర్గాలు తయారయ్యాయి. ఇక వంశీకి చెక్ పెట్టడానికి యార్లగడ్డ వెంకట్రావునే



ఎన్నికల బరిలో దించారు చంద్రబాబు. అటు టీడీపీ, ఇటు వైసీపీల్లో సొంత కేడర్ అంటూ లేకుండా పోయిన వంశీ.. పోలింగ్ రోజున పోల్ మేనేజ్మెంట్ విషయంలో పూర్తిగా చేతులెత్తేశారు. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు చురుగ్గా పర్యటిస్తుంటే వంశీ ఆయన వెనుకే తిరగడం కనిపించింది. ఆ క్రమంలో అక్కడక్కడా యార్లగడ్డ వర్గాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారు. విజయవాడ రూరల్ మండలం నున్న, గన్నవరం మండలం సూరంపల్లి, ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఉద్దేశపూర్వకంగా యార్లగడ్డ వెంకట్రావుపై దాడికి యత్నించారు.పోలీసులు చెదరగొట్టడంతో వివాదం సద్దుమణిగింది.తర్వాత వంశీ సూరంపల్లి బైపాస్ వద్ద వెంకట్రావును అడ్డుకునేందుకు యత్నించారు. భారీగా తెదేపా శ్రేణులూ అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాలూ పరస్పరం దూసుకొచ్చాయి. పోలీసులు వారిని చెదరగొట్టారు. ఆ క్రమంలో యార్లగడ్డ వర్గీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వంశీ కాన్వాయ్పై దూసుకొచ్చారు. వంశీ కాన్వాయ్లోని రెండు వాహనాలపై రాళ్లు విసరడంతో పాక్షికంగా అద్దాలు ధ్వంసమయ్యాయి. ఆ దశలో టీడీపీ శ్రేణులు వంశీపై ప్రత్యక్షంగా దాడికి దిగే ప్రయత్నం చేశాయి. అయితే పోలీసులు అడ్డుకోవడంతో వంశీని వదిలేశారు. దాంతో నిస్సహాయస్థితిలో వంశీ అక్కడ నుంచి వెళ్లిపోయారు. మొత్తానికి ఓ పక్క వైసీపీ కోపరేషన్ లేక మరోపక్క పోల్ మేనేజ్మెంట్ చేయలేక ఢీలాపడ్డ వంశీ అలజడులు సృష్టించడానికి విఫల యత్నాలు చేయడం, ఓటమి భయంతోనే అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# రాష్ట్రమా? రావణ కాష్టమా?

**● రాష్ట్రమా?రావణ కాష్టమా? హింస రాజ్య విధానంగా జగన్ పాలన ● రాక్షస రాజకీయ భూతం జడలు విప్పి నాట్యం ● నియంతలు పాలించే చోటకూడా లేదు ఇంత కర్కసత్వం ● రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలుకు నోచుకోవట్లే ● పోలీసుల వత్తాసుతో వైకాపా మూకలు,నాయకులు విచ్చలవిడి తనం**

నీరుకొండ ప్రసాద్
9849625610

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాష్ట్రం రావణ కాష్టంలా రగులుతూనే ఉంది. జగన్ పాలనలో హింస రాజ్యవిధానంగా మారి ంది.ప్రజల యోగక్షేమాలు చూడాల్సిన రాజ్యం అందుకు బిన్నంగా వ్యవ హరిస్తుంది. సొంత ఏజెండాతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారు. రాక్షస రాజకీయ భూతం జడలు విప్పి నాట్యం చేస్తుంది. ఏ రాచరికంలోనూ,ఏ నియంత పాలనలోనూ కనిపించని దౌర్జన్య కాండ రాష్ట్రంలో కొనసాగుతుంది. నియంతలు పాలించే చోటకూడా ఇంత కర్కసత్వం ఉండదేమో. రాష్ట్ర అభివృద్ధి మాట దేవుడెరుగు మరింత అధోగతి పాలు అయింది. ఆంధ్రప్రదేశ్లో ఎలాంటి దయనీయ పరిస్థితులు ఉన్నాయో పౌర సమాజం అర్థం చేసుకోవాలి. పాలనలో అరాచక ధోరణలు చొరబడి ఎవ్వరికి రక్షణ లేకుండా పోయింది. ఐపిఎస్ అధికారులు సైతం పై నుంచి వస్తున్న ఆదేశాలను అమలు చెయ్యడంతో రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలుకు నోచుకోవడం లేదు. పోలీసుల వత్తాసుతో వైకాపా మూకలు,నాయకులు విచ్చలవిడి తనంతో వ్యవహరిస్తున్నారు. ప్యాక్షనిజం తలకెక్కించు కొన్న వ్యక్తి పరిపాలనలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, మానవీయ విలువలు మంట కలిసిపోతున్నాయి. అనపర్తి, గన్నవరం లలో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత జుగుప్సాకరం.రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు, రూల్ ఆఫ్ లా లేదు అనడానికి ఇంత కన్నా ఏం నిదర్శనం కావాలి. ప్రజలు నమ్మి అధికారం ఇస్తే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో తాలిబన్ల రాజ్యం తెచ్చారు. రాష్ట్రం లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి అనడానికి రాష్ట్రంలో నిత్యం జరుగుతున్న సంఘటనలే నిదర్శనం.విషంలో పుట్టిన పురుగుకి విషమే ఆహారం అయినట్లు అరాచకులకు అధికారం ఇస్తే అరాచకంతోనే రాజ్యమేలుతున్నారు. తాము అధికారంలో వున్నాం ఏదైనా చెయ్య వచ్చు అనుకొంటున్నారు వైసీపీ నాయకులు. కానీ దుర్యోధనుడి అహంకారం కౌరవ వంశం నాశనానికి కారణమైంది.హిరణ్య కశివుడి మూర?త్వం అతని పతనానికి కారణ మైందన్న వాస్తవాలు వైసీపీ నాయకులు గుర్తించాలి రాష్ట్రం లో పోలీసు వ్యవస్థను తమ రాజకీయ ప్రయోజనాలకోసం రాళ్లెత్తే కూలీలుగా మార్చారు.రాష్ట్రంలో కొందరు పోలీసు ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నతీరు ఏపీ పోలీసు వ్యవస్థకే మాయని మచ్చగా మిగిలి పోనుంది,తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో పోలీసులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అడ్డుకొన్నవిధానం చూసి ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకొన్నది. హింసకు తావు లేకుండా ప్రతిపక్ష నాయకుడి పర్యటన కొనసాగించేలా తోడ్పాటు అందించడం,రక్షణ కల్పించడం పోలీసులు భాధ్యత. కానీ జగన్ పాలనలో ప్రతిపక్ష నాయకుడిని అడ్డుకోవడం, వేధించడం,రౌడీయిజం చెయ్యడం వంటి వికృతాలు తారాస్థాయికి చేరాయి.ఇండియన్స్ పీనల్ కోడ్ ని వైసిపి పీనల్కోడ్ గా మార్చారు.

గతంలో చాలా మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు. కానీ ఈ విధమైన కక్ష సాధింపులతో,పగ,ప్రతీకారంతో ఏ ప్రభుత్వం,ఏ ముఖ్యమంత్రి వ్యవహరించలేదు. అధికారంలో వున్నప్రభుత్వాలకు పోలీసులు కొంత అనుకూలంగా వ్యవహరించడం సహజమే. కానీ ఎన్నడూ ఈ విధంగా కొందరు ఐ పిఎస్ లు,కొందరు పోలీసులు జగన్ ప్రభుత్వానికి వీర విధేయత చూపిస్తూ, వీర గంధాలు పూస్తున్నారు. ఏ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను ఇంత నీఛాతి,నీచంగా వాడుకొన్న పరిస్తితి గతంలో లేదు.ఐపి ఎస్ అధికారులు సర్వీసులో చేరే ముందు రాజ్యాంగాన్ని,చట్టాలను గౌరవిస్తామని ప్రమాణం చెస్థారు.కానీ నేడు ప్రజా స్వామ్యాన్ని పరిరక్షిస్తూ,నిజాయితీతో రాజ్యాంగ నిబంధనలు,చట్టాలను పాటించాల్సిన అవసరాన్నిఐపి ఎస్లు గుర్తించడం లేదు. ముఖ్యమంత్రి ఆదేశాన్ని సున్నితంగా తిరస్కరించి న అధికారుల శకం అంతరించి ,స్వామి కార్యంతో పాటు,స్వకార్యం నెరవేర్చుకొంటూ ప్రతిపక్షాలను వేధించడం,సభలను అడ్డుకొనే సంతతి నేడు ప్రజాస్వామ్య పునాదులను కదలబారుస్తుంది.బ్రిటీష్ పాలనలో లక్షలాది మందితో గాంధీజీ నడుస్తూ స్వాతంత్ర్య ఉద్యమం చేసినా ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం ఈ తరహా అరాచక జీఓ1 రద్దు అమలు చేయలేదు.ప్రజలకు, అసంబద్ధ చీకటి జీవోలను తెచ్చి ప్రతిపక్షాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారు. ప్రతిపక్షాలను అణచివేలా జీవోలు తెచ్చి ప్రజాస్వామ్యానికి తలకొరివి పెడుతున్నారు.అందుకే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి మరో ఉద్యమం చేపట్టాల్సిన అత్యవసరం ఏర్పడింది.భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి ఫాసిష్టుల రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నారు. జగన్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక,చట్ట వ్యతిరేక,రాజ్యాంగ వ్యతిరేఖ,నిరంకుశ పాలనను ప్రశ్నించాల్సిన సమయం ఆసన్న మైంది.నాలుగేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పై జరిగిన దాడులు ఒకసారి పరిశీలిస్తే పల్నాడు ప్రాంతంలోవైసిపి నాయకుల దాడుల్లో గాయపడిన తెలుగుదేశం కార్యకర్తలను పరామర్శించడానికి చంద్రబాబు బయలుదేరితే ఆయన బయటికి రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కట్టి నిర్బంధించారు పోలీసులు.తర్వాత రాజధాని ప్రాంతం అమరావతిలోరైతుల దీక్షకు మద్దతు తెలిపెందుకు బయలుదేరిన చంద్రబాబు కాన్వాయి పై వైసిపి నాయకులు రాళ్లు,చెప్పులతో దాడి చేస్తే దాన్ని సమర్థించే విధంగా ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కుఎవరికైనా ఉందంటూ అప్పటి పోసు అధికారి సమర్థించుకున్నారు, తర్వాత అయ్యన్న పాత్రుడి కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరయ్యేదుకు చంద్రబాబు విశాఖ వెళితే విశాఖ విమానాశ్రయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయనను అడ్డుకొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకూ పాల్పడుతున్నారని అడ్డుకొనేందుకు తిరుపతి వెళితే రేణిగుంట విమానాశ్రయం లో చంద్రబాబుని అడ్డుకొని రోజంతా నిర్బంధించారు. తర్వాత ఎమ్మెల్యే జోగిరమేష్ వందల మంది గుండాలతో చంద్రబాబు ఇంటి పై రాడ్డు లతో,కర్రలతో దాడికి దిగితే పోలీసులు అడ్డుకోలేదు.జోగి రమేష్ వందల మందితో చంద్రబాబుఇంటి పై దాడికి వెళితే చంద్రబాబును కలవడానికి వెళ్లాడని ప్రకటనలు ఇప్పించారు. తర్వాత డిజిపి ఆఫీసుకు కూతవేటు దూరంలోనే వున్న టీడీపీ రాష్ట్ర కార్యాలయం పై వందలాది మంది వైసిపి కార్యకర్తలు దాడి చేసి ఆఫీసు పగలగొడితే పోలీసులు పట్టించుకోక పోగా తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడి జరిగిన విషయమే మాకు తెలియదని చేతులు దులుపుకొన్న చరిత్ర ఆంధ్రప్రదేశ్ పోలీసులది. తర్వాత సొంత నియోజక వర్గం కుప్పంలో చంద్రబాబు పర్యటన అడ్డుకుంటామని వైసిపి నాయకులు ముందే పిలుపు ఇచ్చి అడుగడునా అడ్డుకున్నాపోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు.చంద్రబాబు అనపర్తి లో చంద్రబాబు పర్యటనకు పోలీసులే అనుమతి ఇచ్చి ముఖ్యమంత్రి ఆదశాలతో రద్దు చేసారు.ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు రాష్ట్రంలో పర్యటించే హక్కులేదా? 14 ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రిగా,15 ఏళ్ళు గా ప్రతిపక్ష నాయకుడిగా,28 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా,జాతీయ రాజకీయాల్లో క్రియా శీలంగా వ్యవహరించిన నాయకుడిగా,44 ఏళ్ళ రాజకీయ చరిత్ర,దేశ రాజకీయాల్లో సీనియర్ నాయకుడిగా,ఎన్ ఎస్ జి



భద్రత వున్న చంద్రబాబు పట్ల ప్రభుత్వం,పోలీసులు వ్యవహరించాల్సిన తీరు ఇదేనా?నాలుగేళ్లుగా అధికారం పక్షం ఎంత అనైతికంగా,అప్రజాస్వామికంగా, క్రూరంగా ప్రజాస్వామ్యాన్నికాలరాసి అరాచకంగా వ్యవహరిస్తున్నాపోలీసులది ప్రేక్షక పాత్రే అని చెప్పాలి.జగన్ రెడ్డి ఎలా ఆడమంటే పోలీసు వ్యవస్థ అలా ఆడుతుంది. చంద్రబాబుకు జామర్లతో భద్రత కల్పించాల్సిన పోలీసులు అందుకు భిన్నంగా వ్యవహరించారని, ఎన్ ఎస్ జి బృందం తమ కేంద్ర కార్యాలయానికి లేఖ రాసే పరిస్థితి వచ్చింది.చంద్రబాబుకి సరైన రక్షణ కల్పించడం లేదని ఎన్ఎస్జి ఆయన భద్రతా దళం కేంద్రానికి నివేదించడం అంటే చంద్రబాబు భద్రత పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందొ అర్థం అవుతుంది.పోలీసులు రాజకీయ పార్టీలతో నిమిత్తం లేకుండా పనిచేయాలి.రాజ్యం వేరు-ప్రభుత్వం వేరు. రాజ్యం శాశ్వతంగా వుంటే ప్రభుత్వాలు వస్తూ పోతుంటాయి.పోలీసులు ప్రజల,ప్రతిపక్షాల హక్కులు,స్వేచ్చను కాపాడానికి వున్నారని హైకోర్టు హెచ్చరించింది. ఈ నాలుగేళ్లలో ఎంత మంది పోలీస్ అధికారులు హైకోర్టు మెట్లెక్కి దిగారో చెప్పనక్కరలేదు.పలుమార్లు డీజీపీనే స్వయంగా హైకోర్టు ముందు హాజరు అయి వివరణ ఇచ్చుకోవాల్సిన దుస్తితి. పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరు పై హైకోర్టు,సుప్రీం కోర్టులు తూర్పార పట్టినా వారిలో మార్పు రాకపోవడం భాధాకరం. గతంలో ముఖ్యమంత్రులు ఏదైనా ఆదేశాలు ఇస్తే అవి ఆచరణీయం కాకపోతే ఇది సాధ్యంకాదు ఈ విధానం మార్చుకోవాలని సలహాలు ఇచ్చిన ఐ ఏ ఎస్ లను,ఐ పీ ఎస్ లను మనం చూసాం. కానీ నేడు ఆంధ్రప్రదేశ్ లో జీ హుజూర్ అనే ఐపీఎస్లను చూస్తున్నారు ప్రజలు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమంత్రులు శాశ్వ తం కాదు.డిజిపిలు శాశ్వతం కాదు. పోలీసులు ఇష్టా రాజ్యంగా ముఖ్య మంత్రి మెప్పుకోసం ఆదేశాలు ఇచ్చితప్పుడు పనిచేయించి తప్పుడు కేసులు పెట్టించి,ప్రతిపక్ష నాయకులను వేధించిన అధికారులు ప్రభుత్వాలు మారితే వాళ్ళ పరిస్థితి ఏమిటి?ప్రభుత్వం చెప్పినట్లు వ్యవహరించ లేక కొంత మంది పోలీసు అధికారులు ఎంతోమంది సఫర్ అవుతున్నారు. పోలీస్ వ్యవస్థ కున్న విలువలను పెంచాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి . జగన్ రెడ్డి విధానాలను గుడ్డిగా సమర్థించి పోలీసులు చరిత్ర హీనులుగా మిగిలి పోకండి.ఏ నియంత పాలనలో కూడా కనపడని పగ,ప్రతీకారం,దౌర్జన్యం, అడ్డు కోవడం జగన్ పాలనలో కొనసాగుతుంది. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతి పక్షాన్ని వేధించడం జగన్ ప్రభుత్వానికి ఒక వికృత క్రీడగా మారింది. నాలుగేళ్లుగా ఈ తరహా నిర్బంధ కాండసాగుతూనే వుంది. గతంలో పోలీస ఎలు ఈ విధంగా వ్యవహరించిన దాఖలాలు ఉన్నాయా? రాష్ట్రంలో అధికారం పక్షం అనైతికంగా,అరాచకంగా చేస్తున్న విధ్వంసం సామాన్యమైనది కాదు. అధికార పార్టీ నాయకులు ఎంత వికృతంగా చెలరేగిపోతున్నా పోలీసులది ప్రేక్షక పాత్రే.ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ చర్యలు ప్రశ్నించడం ప్రతిపక్షం భాధ్యత అని పోలీసులు గుర్తించాలి.జనహితం కాక్షించే వారిపై వివేకం,విచక్షణ లేకుండా అక్రమ కేసులు బనాయించడం,పర్యటనలు అడ్డుకోవడం,విధ్వంసం చెయ్యడం, వేధించడం,వారి గొంతులు నొక్కడం ప్రజాస్వామ్యం కాదు.ఇప్పటికైనా పోలీసు అధికారులు అధికార పార్టీ నాయకుల ఆదేశాలను గుడ్డిగా ఆచరించే విధానానికి స్వస్తి చెప్పండి.పోస్టుల కోసం నెలబారుగా వ్యవహరించి అత్యున్నత పోలీసు వ్యవస్థకు తలవంపులు తేవడమానుకొండి.ముఖ్యమంత్రి మెప్పుకోసం ప్రజాస్వామ్యాన్నికాలరాయకండి. ప్రజలకు,ప్రతిపక్షాలకు రక్షణ కల్పించడంలో పోలీసులదే కీలక పాత్ర.ప్రభుత్వాల చేతిలో పోలీసు వ్యవస్థ కీలు బొమ్మయితే ప్రతిపక్షానికి, ప్రజలకు దిక్కెవ్వరు?

# అభివృద్ధికి వెన్నుదన్నుగా టెలికమ్యూనికేషన్

**● ప్రపంచ నలుదిశలా అందుబాటులో సత్వర సమాచారం ● ఆ మూల నుంచి ఈ మూల వరకూ ఇప్పుడు సెకన్లలో చేరిపోతోందిసాంకేతిక పరిజ్ఞానాన్ని ● అభివృద్ధి పరచడమే ప్రధాన లక్ష్యం ● శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్న భారత్ ● దేశా ఆర్థిక పరిపుష్టికి సమాచార రంగం కీలక పాత్ర**

- దయ్యాల అశోక్
95508 89907

సమాచారం ఒకరి నుంచి మరొకరికి చేరాలంటే గతంలో చాలాకాలం పట్టేది. ఆ తరువాత క్రమంగా నెలలు, పక్షాలు, వారాలు, రోజులు నుంచి గంటలు, నిమిషాలు.. చివరకు సెకన్లకు చేరుకొంది. ప్రత్యక్షంగా చూసే వీలూ కలుగుతోంది. దీంతో ప్రపంచంలోని సమాచారమంతా ఆ మూల నుంచి ఈ మూల వరకూ ఇప్పుడు సెకన్లలో చేరిపోతోంది. దీంతో సమాచార యుగంలో సమాచార ప్రసారం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో అర్థమైపోతోంది. మే 17వ తేదీ.. ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవం. 2005 నుండి ప్రతి సంవత్సరం మే 17ను ప్రపంచ టెలికమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సొసైటీ డేగా పాటిస్తు వస్తున్నారు. తొలుత అంతర్జాతీయ టెలిగ్రాఫ్ కన్వెన్షన్పై 1865 మే 17న పారిస్లో సంతకం చేశారు.

1969, మే 17న ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవాన్ని తొలిసారిగా జరుపుకున్నారు. ఆ క్రమంలో తొలిసారి సంతకం చేసిన మే 17వ తేదీన ప్రపంచవ్యాప్తంగా టెలికమ్యూనికేషన్ దినోత్సవంగా జరుపుకొంటున్నారు. అయితే దీన్ని ప్రాముఖ్యతను యావత్ ప్రపంచ దేశాలు గుర్తించాలని 2005లో ట్యూనిస్లోని ఇన్ఫర్మేషన్ సొసైటీ శిఖరాగ్ర సమావేశంలో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య తీర్మానాన్ని ప్రకటించింది. ఈ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ దూసుకుపోతోంది.

దేశా ఆర్థిక పరిపుష్టికి సమాచార రంగం కీలక పాత్ర పోషిస్తోంది. సెల్ ఫోన్ తయారీ నుంచి వాటి విడి భాగాలు ఇతర దేశాలకు ఎగుమతి వరకు చైనాతో పోటీ పడుతోంది. అలాగే నగదు లావాదేవిలు, ఆన్లైన్ సేవలు వంటి అన్ని సెల్ ఫోన్ కేంద్రంగానే సాగుతోన్నాయి. అంతేకాదు.. సెల్ ఫోన్ రీచార్జ్ పేరుతో అటు పలు నెట్ వర్క్ కంపెనీలకు ఇటు ప్రభుత్వానికి సైతం భారీగా ఆదాయం సమకూరుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థకు ఈ టెలికమ్యూనికేషన్స్ రంగం వెన్నుదన్నుగా నిలుస్తోందనడంలో ఎటువంటి సందేహం లేదు. భారతదేశంలో, టెలికమ్యూనికేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలో మొబైల్ ఫోన్ వినియోగదారుల సంఖ్య 120 కోట్లకు పైగా ఉంది.

ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోంది. ఈ వృద్ధి డిజిటల్ ఆర్థిక వ్యవస్థ యొక్క అభివృద్ధికి దారితీసింది, ఇది మరింత మంది భారతీయులకు ఆర్థిక అవకాశాలను అందిస్తోంది. మనం కనెక్ట్ అవ్వడం, భాగస్వామ్యమవ్వడం, అభివృద్ధి చెందడం వంటి అంశాలు కొనసాగించడానికి టెలికమ్యూనికేషన్ టెక్నాలజీ కీలకం.


మరోవైపు ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ అండ్ కమ్యూనికేషన్పై ప్రభుత్వం అవగాహన పెంచేందుకు పలు కార్యక్రమాలు సైతం చేపడుతోంది. నవంబర్ 2006లో టర్కీలోని అంటాల్యాలో జరిగిన ప్లీనిపోటెన్షియరీ కాన్ఫరెన్స్ మే 17ను ప్రపంచ టెలికమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. అలాగే ప్రపంచ కమ్యూనికేషన్ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికత, ఇంటర్నెట్ గురించి సానుకూలతను వ్యాప్తి చేయడం. అదే విధంగా ప్రపంచ టెలికమ్యూనికేషన్ డే అనేది మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సమాచారం అందుబాటులోకి తీసుకురావడమే.

సుదూర ప్రాంతాల మధ్య దూరాన్ని తగ్గించేలా కమ్యూనికేషన్ని వ్యాప్తి చేయడమే ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. మన జీవితంలో కమ్యూనికేషన్ ఎంత కీలకమైనదో అవగాహన పెంచడం, ఈ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధిపరచడం వంటివి ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యాలు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటూ, తద్వార ఒకరికొకరం కలుసుకుంటూ, సహకరించుకుంటే మానవ సమాజం మరింతా అభివృద్ధి చెందుతుంది.

ప్రపంచ టెలికమ్యూనికేషన్, సమాచార సమాజ దినోత్సవం జరుపుకునే రోజు మాత్రమే కాకుండా, దాని సవాళ్లను పరిష్కరించడానికి, దాని ప్రయోజనాలను అందరికీ అందుబాటులో ఉంచడానికి నిరంతరం మనం ఏమి చేయవచ్చు అనే దానిపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

# మీరు భయపడకండి

- పాక్ ఆక్రమిత కశ్మీర్ మనదే
- మేమే వెనక్కి తెస్తాం
- హోం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు



సిరాంపూర్... పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ భారత్ లో భాగమని అన్నారు. మరోసారి ప్రధానిగా మోదీ అధికారంలోకి రాగానే ఈసారి పాక్ ఆక్రమిత కశ్మీర్ ను కూడా వెనక్కి తీసుకుంటామని వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బంగాల్లోని సిరాంపూర్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ భారీ బహిరంగ సభ జరిగింది. ఇందులో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇంకా కశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దుకు ముందు, తర్వాత ఉన్న పరిస్థితులను గురించి ప్రస్తావించారు. 2019 లో తాము తీసుకున్న ఆ నిర్ణయం చాలా సాహసోపేతం అని అన్నారు. దానివల్లే ఇప్పుడు కశ్మీర్ లో శాంతి భద్రతలు కనిపిస్తున్నాయని.. ఇంకా పాకిస్థాన్ ఆధీనంలో ఉన్న పీఓకేలో ఉద్రిక్తతలు, ఘర్షణలు చెలరేగుతున్నాయని అన్నారు.

పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ భారత్లో భాగం అవునా కాదా? అందరూ గట్టిగా చెప్పండి. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్ లో భాగం. దాన్ని మేం తిరిగి భారత్ లో కలుపుతాం అని అమిత్ షా వ్యాఖ్యలు చేశారు.పీఓకేని స్వాధీనం చేసుకోవాలనే డిమాండ్ను కాంగ్రెస్ సపోర్ట్ చేయడం లేదు.

కాంగ్రెస్ నేతలు మణిశంకర్ అయ్యర్ వంటి కాంగ్రెస్ నాయకులు తమ వద్ద అణుబాంబు ఉన్నందున అలా చేయవద్దని చెప్పారు.

కానీ, ఈ పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్లో భాగమని, దాన్ని తిరిగి మన ఆధీనంలోకి తీసుకుంటామని చెబుతున్నాను. మణిశంకర్ అయ్యర్, ఫరూక్ అబ్దుల్లాలు పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించి మాట్లాడకూడదని పాకిస్థాన్ వద్ద అణుబాంబు ఉందని మమ్మల్ని భయపెట్టేవారు. రాహుల్ బాబా, మమతా దీదీ, మీరు ఎంత భయపడినా పాక్ ఆక్రమిత కశ్మీర్ మనది. దాన్ని వెనక్కి తీసుకుంటాం అని అమిత్ షా అన్నారు.

# నాకు ముస్లిం స్నేహితులే అన్నం పెట్టేవారు

- ఈద్ రోజున ఆ వర్గానికి చెందిన కుటుంబాలే మాకు ఆహారం ఇచ్చేవారు
- ఓటు బ్యాంకు రాజకీయాలు తానెప్పుడు చేయలేదు
- నా వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించి మాత్రమే
- సబ్కా సాథ్-సబ్‌క వికాస్‌ను బలంగా నమ్ముతాను
- ఓ మీడియా ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోడీ



వారణాసి: తన వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించి మాత్రమేనని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. తన వ్యాఖ్యలను ముస్లిం సమాజం గురించి అంటూ వక్రీకరించి జరిపిన దుష్ప్రచారంపై ఆశ్చర్యపోయానన్నారు. చిన్నప్పుడు తమ ఇంట్లో ఈద్ పండగను కూడా నిర్వహించేవారమని కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు.

నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను. సబ్కా సాథ్-సబ్కా వికాస్ను బలంగా నమ్ముతాను. నా మాటలపై జరిగిన దుష్ప్రచారం చూసి షాక్ అయ్యాను. ఎక్కువమంది పిల్లలు గురించి మాట్లాడినప్పుడు అది ముస్లింల గురించి అని ఎవరు చెప్పారు..? పేద కుటుంబాల్లోనూ ఇదే పరిస్థితి. కొన్ని కుటుంబాల్లో వారి సామాజిక పరిస్థితితో సంబంధం లేకుండా అధిక సంతానం ఉంది. అది ఏ వర్గం అని నేను ప్రస్తావించలేదు. చూసుకోగలిగినంతమంది సంతానాన్నే కనాలి కానీ..వారిని ప్రభుత్వం చూసుకునే పరిస్థితి ఉండకూడదని మాత్రమే చెప్పాను అంటూ మోదీ స్పష్టత ఇచ్చారు.

2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్లో అల్లర్లు జరిగినప్పుడు మోదీ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. తన ప్రత్యర్థులు ముస్లిం వర్గంలో తన ప్రతిష్ఠను దెబ్బతీశారని దుయ్యబట్టారు. చిన్నప్పుడు మా ఇంటి చుట్టుపక్కల ఎన్నో ముస్లిం కుటుంబాలు ఉండేవి. మా ఇంట్లో కూడా మిగతా పండగలతో పాటు ఈద్ కూడా నిర్వహించేవాళ్లం. ఈద్ రోజున మా ఇంట్లో వంట చేసుకునేవాళ్లం కాదు. ఆ వర్గానికి చెందిన కుటుంబాలే మాకు ఆహారం తెచ్చిఇచ్చేవి. అలాగే మొహర్రంలోనూ భాగమయ్యేవాళ్లం. అలాంటి ప్రపంచంలో నేను పెరిగాను. నా స్నేహితుల్లో చాలా మంది ముస్లింలు ఉన్నారు అని వెల్లడించారు. అలాగే ఈ ఎన్నికల్లో ఆ వర్గం నుంచి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించగా..ఈ దేశ ప్రజలు తనకు ఓటు వేస్తారని సమాధానం ఇచ్చారు. హిందూ-ముస్లిం అంటూ తేడా చూపడం ప్రారంభించిన రోజు.. ప్రజాజీవితంలో ఉండే అర్హత తనకు ఉండదన్నారు. అలాంటి తేడా ఎన్నటికీ చూపనంటూ ప్రతిజ్ఞ చేశారు.

కొద్దిరోజుల క్రితం రాజస్థాన్లో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ మోదీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది. ఆ మేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి పంచుతారు. మీ ఆస్తులను జప్తు చేసే అధికారం ప్రభుత్వాలకు ఉందా? అర్బన్ నక్సలిజం మనస్తత్వం ఉన్న ఆ పార్టీ నాయకులు మహిళల మంగళ సూత్రాలను కూడా వదలరు. మీ కష్టార్జితం చొరబాటుదారుల పాలవడం మీకు సమ్మతమేనా? అని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి.

# మోడీకి ఏది ఇష్టమో అది వండిపెడతా..?

- మరి తింటారా..? ప్రధానికి సీఎం మమతా ఆఫర్
- ప్రజల ఆహారపు అలవాట్లలో జోక్యం చేసుకోవడం తగదంటూ చురకలు
- హిందువులను అవమానిస్తున్నారంటూ మమతపై బిజేపి నేతలు ఫైర్

కోల్కతా... పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోడీ టార్గెట్గా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ కోసం ఏదైనా వండడానికి సిద్ధంగా ఉన్నానని.. అయితే ప్రధానమంత్రి దానిని రుచి చూడటానికి సిద్ధంగా ఉంటారో..? లేదో.. తెలియదంటూ.. వ్యాఖ్యానించారు. ప్రజల ఆహారపు అలవాట్లలో జోక్యం చేసుకోవడం తగదంటూ మమతా బెనర్జీ బిజెపికి చురకలంటించారు. నవరాత్రుల సందర్భంగా బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ చేపలు తింటూ కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అయితే.. దీనిపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది.. నవరాత్రుల సమయంలో హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాంటూ ఆరోపించారు. ఈ విషయంపై తాజాగా.. ప్రధాని నరేంద్ర మోదీ కూడా తేజస్విపై విరుచుకుపడ్డారు. నవరాత్రులలో కొంతమంది హిందువులు మాంసాహారానికి దూరంగా ఉన్న కాలంలో ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ చేపలు తింటున్నారని ప్రధాని మోదీ ఫైర్ అయ్యారు. దీనిపై సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. ప్రధాని కోరుకుంటే, నేను ఆయనకు వండి పెట్టగలను. ఆయన నేను చేసిన వంట తింటారో..? లేదో తెలియదు.. కానీ.. చిన్నప్పటి నుంచి మంచిగా వంట చేస్తాను. నా వంటను అందరూ మెచ్చుకుంటున్నారు. అయితే మోదీజీ నేను వండిన ఆహారం తింటారా? వారు నన్ను నమ్మితే.. ఆయనకు ఏది నచ్చితే అది వండుతాను.. తింటారా? అంటూ మమతా పేర్కొన్నారు. తనకు ఢోక్లా వంటి శాఖాహారం ఎంత ఇష్టమో, చేపల పులుసు కూడా అంతే ఇష్టమంటూ మమతా బెనర్జీ పేర్కొన్నారు. హిందువులలోని వివిధ వర్గాలకు వారి సొంతత నియమాలు ఉన్నాయని.. వారి ఆహారపు అలవాట్లు కూడా భిన్నంగా ఉంటాయన్నారు. ఎవరు ఏం తింటారో తేల్చడానికి బీజేపీ ఎవరు? భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి అత్యుత్తమ ఉదాహరణ.. బీజేపీ నేతలకు ఎంత తక్కువ అవగాహన ఉందో దీన్నిబట్టి తెలుస్తోంది.. అంటూ విమర్శించారు

ప్రధానికి ఆహారం వండిపెడతానన్న మమతా బెనర్జీ వ్యాఖ్యాలపై బీజేపీ ఎదురుదాడి చేసింది. మోదీ జీకి చేపలు.. తినిపించాలనుకుంటున్నారు.. ముఖ్యమంత్రి ఉద్దేశపూర్వకంగా ప్రధానిని ఆహ్వానించారు. ప్రధాని శాకాహారుడని, చేపలు లేదా మరే ఇతర మాంసాహారం తినరని ఆమెకు బాగా తెలుసు.. అందరికి నచ్చినవి తినాలని ఆయన విశ్వసిస్తే, మోదీజీ మాటలను ఎందుకు వక్రీకరిస్తున్నారు? హిందువులను అవమానిస్తున్నారు అంటూ



త్రిపుర మాజీ గవర్నర్ తథాగత రాయ్, బీజేపీ నేత శంకుదేవ్ పాండా సీఎం మమతా పై ఫైర్ అయ్యారు.

సీపీఎం నాయకుడు వికాస్ భట్టాచార్య మాట్లాడుతూ.. మమతా దీదీ కచ్చితంగా ప్రధానికి వంట చేయగలరు. అవమానించారా..? లేదా అనేది నాకు తెలియదు. మోడీ రాజకీయాలను వ్యతిరేకిస్తున్నప్పటికీ, ఇద్దరూ మతంతో రాజకీయాలు చేస్తున్నారంటూ పేర్కొన్నారు.

# తెలంగాణకు తలమానికంగా మరో ప్రాజెక్టు

- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ట్రయల్ రన్ సక్సెస్
- రెండు యూనిట్లలో ఫేజ్ -1తో టీఎస్ జెన్‌కో ముందడుగు
- విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేస్తున్న జెన్‌కో
- తెలంగాణ విద్యుత్ వెతలు తీరేందుకు అవకాశాలు



హైదరాబాద్... గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లో చారిత్రక ఘటం ప్రారంభమైంది. పవర్ ప్లాంట్లో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో రెండు యూనిట్లలో ఫేజ్ -1 కింద టీఎస్ జెన్కో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించి విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేసింది. త్వరలో దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్కు అనుసంధానం చేయనున్నారు.

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో వైటిపిఎస్ నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. ఒక్కో యూనిట్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు ఎక్కువ కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది.

యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటి)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. దీంతో ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనలను కేంద్రానికి పంపారు. వీటిని పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది.

దీంతో పవర్ ప్లాంట్ పనులను జన్కో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి తరలించేందుకు 22 కిలోమీటర్ల మేర చేపట్టిన పైపు లైన్ పనులు, రిజర్వాయర్ నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. విద్యుత్ ఉత్పత్తికి కావలసిన బొగ్గును దామరచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ నుంచి యాదాద్రి థర్మల్ ప్లాంట్ వరకు 8.5 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ కూడా నిర్మిస్తున్నారు. హైటెన్షన్ విద్యుత్లైన్ టవర్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్లోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. ఇందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలర్లలో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయును విడుదల చేశారు. ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేసినట్లు జెన్కో అధికారులు చెబుతున్నారు. ఈ ట్రయల్ రన్ లో టీఎస్ జెన్కో సిఎండి రిజ్వి పాల్గొన్నారు.

# సీఎం వ్యాఖ్యలను ఖండించిన హరీష్ రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ విద్యుత్ ఉద్యోగులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎక్స్(ట్విటర్) వేదికగా ఖండించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు. కరెంట్ కోతల విషయంలో సిఎం రేవంత్ రెడ్డి గారు తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతి పక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు.విద్యుత్ రంగ వైఫల్యాలకు నేనే భాద్యుడిని అన్నట్టుగా మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఆయన వైఖరి ఆడ రాక పాత గజ్జెలు అనే సామెతను గుర్తు చేస్తున్నది. బిఆర్ఎస్ ప్రభుత్వం, 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించింది. రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపింది.కేవలం 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను కుప్ప కూల్చింది. గృహావసర, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపోయే విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైంది.తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు, ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై రేవంత్ రెడ్డి నిరాధార ఆరోపణ చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ పునర్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగులను చీటికి మాటికి నిందించడం, చర్యలు తీసుకోవడం వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమే.విద్యుత్ ఉద్యోగుల పై నెపం నెట్టడమే తప్ప కరెంటు కోతలను ఎలా సరిదిద్దాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి లేకపోవడం దురదృష్టకరం.సీఎం ఇలాంటి చిల్లర మల్లర చేష్టలు మాని కేసీఆర్ హయాంలో రెప్ప పాటు కూడా పోని విధంగా 24 గంటల విద్యుత్ ను ఇచ్చినట్టుగా అన్ని రంగాలకు సరఫరా చేస్తే మంచిది.తన లాగే అందరూ



కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతారని సీఎం భ్రమల్లో ఉన్నట్టున్నారు. వాటిని వీడి పాలన పై దృష్టి పెడితే మంచిది.

# రాజకీయాలను పక్కన బెట్టి రైతులను ఆదుకోవాలి

- తరుగు పేరుతో క్వింటాల్‌కు మూడు కేజీలు తీయడమా
- ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలి
- తెలంగాణ భవన్‌లో సమీక్షా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరించి రాజకీయాలపైనే దృష్టి పెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలుపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్ల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. తరుగు పేరుతో క్వింటాల్కు మూడు కేజీలు తీస్తున్నారని.. రైతులకు అన్యాయం చేయొద్దని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ రోడ్డెక్కి ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో నాలుగు సార్లు బీఆర్ఎస్ మాత్రమే గెలిచిందని తెలిపారు. కేసీఆర్కు బలాన్ని చేకూర్చేలా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మెగా డీఎస్సీ దగా అయిందన్నారు. ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు తానే ఇచ్చినా అని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారన్నారు. ప్రశ్నించే గొంతు.. పార్టీ ఉంటేనే ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. ఒక బ్లాక్ మెయిలర్ను కాంగ్రెస్ పార్టీ పోటీలో పెట్టిందని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే నల్గొండలో నయీమ్ లాంటి వ్యక్తిని తయారు చేసినవాళ్ళం అవుతామన్నారు. ఉద్యోగులను ముఖ్యమంత్రి నిందించటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి దిక్కుమాలిన మాటలు మాట్లాడొద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

నారాయణ ఖేడ్లో టీచర్లపై లాఠీ ఛార్జ్ చేస్తారా అంటూ మండిపడ్డారు. మూడు లక్షల ఎనభై కోట్ల అప్పు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేసిందని రిజర్వ్ బ్యాంకు నివేదిక రిలీజ్ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అంటూ ఫేక్ ప్రచారం చేస్తోందన్నారు. దీనికి సీఎం, డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ ఊసరవెల్లిలా మాట్లాడుతున్నారన్నారు. హైదరాబాద్ విషయంలో బీజేపీ ఏం చేయబోతుందో జూన్ 4 తర్వాత తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు

**మీరు చెప్పే ప్రేమను పెంచడం ఇదేనా రాహుల్ జీ..? : ఎక్స్లో కేటీఆర్ ప్రశ్న**

అచ్చంపేటలో బుధవారం బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు పాల్పడిన ఘటనపై.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మీరు చెప్పే ప్రేమను పెంచడం అంటే ఇదేనా రాహుల్ జీ అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీని ప్రశ్నించారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ ఖాతాలో కేటీఆర్ ఒక పోస్ట్ పెట్టారు.

ఆ పోస్టుకు కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్ నేతలపై దాడి చేస్తున్న ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ నాగర్కర్నూల్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ పోస్టు చేసిన వీడియోను కేటీఆర్ జతచేశారు. కాంగ్రెస్ నేతలు అధికార దుర్వినియోగంతో ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దాడులు, దుర్భాషల్లో పోలీసులు కూడా భాగస్వాములు కావడం సిగ్గుచేటని కేటీఆర్ మండిపడ్డారు. దాడికి పాల్పడిన గూండాలపై, ప్రేక్షకపాత్ర వహించిన పోలీసులపై చర్యలు తీసుకోకపోతే తాము మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయిస్తామంటూ తెలంగాణ డీజీపీ ని ట్యాగ్ చేశారు. తాము కచ్చితంగా న్యాయాన్ని గెలిపించుకుంటామని పేర్కొన్నారు.

# మెట్రోకు మరో మార్గం

- ఎల్ అండ్ టీ వైదొలిగినా స్వాగతిస్తాం
- మహాలక్ష్మీ ఉచిత బస్ ప్రయాణం విజయవంతం
- సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్ లో మెట్రో రైలు, దాని నడిపిస్తున్న ఎల్ అండ్ టీ (లార్సన్ అండ్ టర్బో) పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహాలక్ష్మి ఉచిత బస్సైడ్ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం వల్ల హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టీ (లార్సన్ అండ్ టర్బో) ఇండియా వైదొలగాలని ఉవ్విళ్లూరుతుంటే స్వాగతిస్తున్నామన్నారు. ఈ నెల 15న బుధవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడిన ముఖ్యమంత్రి.. మహిళలు, ట్రాన్స్జెండర్లకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తామన్న కాంగ్రెస్ హామీ మెట్రో రైల్ నష్టంతో ఆగదని స్పష్టం చేశారు. ఎల్అండ్టి నష్టాలు లేదా లాభాల గురించి మేము బాధపడటం లేదు. వాళ్ళని వెల్లనివ్వు. రాష్ట్ర ప్రభుత్వం ఇతర ఎంపికలను అన్వేషిస్తుంది. ఒక కాంట్రాక్టర్ పోతే మరో కాంట్రాక్టర్ వస్తాడు. ఇది పెద్ద విషయం కాదు అని రేవంత్ విలేకరులతో అన్నారు. మే 11న,ఎల్ అండ్ టీ 2026 తర్వాత మెట్రో ప్రాజెక్ట్ నుంచి నిష్క్రమించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి.ఎల్ అండ్ టీ ప్రెసిడెంట్, డైరెక్టర్ శంకర్ రామన్ దీనిపై మాట్లాడారు. మహిళా ప్రయాణికులు కొత్త ఉచిత బస్ పథకాన్ని ఇష్టపడతారని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులు పెరిగినా ఈ మొత్తం బస్సుల సంఖ్య పెరగకపోవడంతో కొత్త పథకం నిలకడగా లేదన్నారు. మహిళలకు ఉచిత బస్ పథకం కొనసాగితే మెట్రో రైలు ప్రాజెక్టు నుంచి తప్పుకోవాల్సి వస్తుందని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ కార్పొరేట్ల ఇష్టాయిష్టాలు, కల్పనల ప్రకారం ప్రభుత్వాలు పనిచేయడం లేదని అన్నారు.ప్రజల సంక్షేమం, ముఖ్యంగా మహిళల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంక ప్రధాన ప్రాధాన్యత. ఏది వచ్చినా ఈ పథకాన్ని కొనసాగిస్తాం. మేము ప్రతి నెలా సత్వరమే టీఎస్ఆర్టీసీకి నిధులను రీయింబర్స్ చేస్తున్నాము. ఉచిత బస్సు పథకం కారణంగా టీఎస్ఆర్టీసీ ఆర్థిక సంక్షోభంలో పడకుండా చూస్తాము అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై 'నో కామెంట్' అన్న కిషన్ రెడ్డి

# సమాధానం చెప్పే వరకు వదలని మీడియా

- ఢిల్లీలో కిషన్ రెడ్డి మీడియా సమావేశం
- ఎన్డీయే అలయెన్స్‌లో ఉంది కదా ఏం చెబుతారని ప్రశ్నించిన మీడియా
- తెలంగాణ అధ్యక్షుడిగా మాట్లాడుతున్నానన్న కిషన్ రెడ్డి
- కేంద్రమంత్రిగా ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించిన జర్నలిస్టులు
- ఏపీలో ఎన్డీయే కచ్చితంగా గెలుస్తుందన్న కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించేందుకు నిరాకరించారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు ఏపీ రాజకీయాలపై ప్రశ్నించారు. దానికి కిషన్ రెడ్డి 'నో కామెంట్' అన్నారు.ఏపీలో ఎన్డీయే అలయెన్స్ ఉంది కాబట్టి ఏం చెబుతారని మీడియా ప్రతినిధులు అడగగా... తాను తెలంగాణ అధ్యక్షుడిగా మాట్లాడుతున్నానని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

ఏపీలో ఎన్డీయే అలయెన్స్ ఉందని, మీరు కేంద్రమంత్రిగా ఏం మాట్లాడుతారని మీడియా ప్రతినిధులు తిరిగి ప్రశ్నించారు.దీనికి కిషన్ రెడ్డి స్పందిస్తూ... తాను ఒకటి మాత్రం చెప్పగలనని... కచ్చితంగా ఆంధ్రాలో ఎన్డీయే గెలుస్తుందని చెప్పగలనని వ్యాఖ్యానించారు. తమకు దేశవ్యాప్తంగా 400 సీట్లు కచ్చితంగా వస్తాయని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రచారం అంత బాగా లేదని చెబితే... మరి రాహుల్ గాంధీ ప్రచారం బాగుందా? అని ప్రశ్నించారు. తెలంగాణలో డబుల్ డిజిట్ వస్తుందని చెప్పామని... కానీ ఎన్ని సీట్లు వస్తాయో చెప్పలేదన్నారు.ఆంధ్రప్రదేశ్ మినహాయించి... తెలంగాణలో, దేశవ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. 'రెండు పార్టీల మధ్య, అభ్యర్థుల మధ్య నిరాశ, నిస్పృహలు ఉండవచ్చు.. పట్టుదల ఉండవచ్చు. రాయలసీమలో ప్రశాంతంగా జరిగాయి. గుంటూరులో కాస్త గొడవలు జరిగినట్లు తెలుస్తోంది. నాకు ఇంకా ప్రత్యక్షంగా సమాచారం రాలేదు' అన్నారు.

# టెట్ పాలిటిక్స్‌కు ఆగస్టు ఫీవర్ తప్పదా?

- పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్‌కు రిఫరెండమేనా?
- బీజేపీకి డబుల్ డిజిట్ ఇస్తున్నారా?
- ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ జనం ఎటువైపు నిలిచారు?
- ఎలాంటి మలుపు అన్నదే ఇప్పుడు సస్పెన్స్
- రాబోయే ఫలితాలు ఏపార్టీకి అనుకూలంగా ఉండబోతున్నాయి?




హైదరాబాద్.. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన పొలిటికల్ వేడి ఎంపీ ఎన్నికలు ముగిసినా చల్లారట్లేదు. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ఓవైపు సీట్లు, ఓట్లు పెంచుకున్న బీజేపీ మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ ఇంకోవైపు ఈ మూడు పక్షాలు హోరాహోరీగా తలపడటంతో పార్లమెంట్ ఫలితాలు ఉత్కంఠ రేపుతున్నాయి.ప్రధాన పార్టీలు నువ్వానేనా? అన్నట్టుగా తలపడిన ఈ ఎన్నికల్లో జనం ఎటువైపు నిలిచారన్నదే తెలియాల్సి ఉంది.తమ పాలనకు రెఫరెండమన్న కాంగ్రెస్ను ఆదరించారా? బీజేపీకి మరింత బలాన్నిచ్చారా? గ్యారేజీకి పోయిన కారును సపోర్ట్ చేశారా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.రిజల్ట్ ఎలా ఉన్నా, నేతల మాటలు మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కొత్తమంటలు రాజేస్తున్నాయి. సీఎం రేవంతడ్డికి ఆగస్టు సంక్షోభం ఎదుర్కోక తప్పదంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చేసిన కామెంట్స్.. దుమారం రేపుతున్నాయి.బీజేపీ నేతల వ్యాఖ్యలకు అదేస్థాయిలో కౌంటర్ ఇస్తున్న కాంగ్రెస్నాయకులు బీజేపీ, బీఆర్ఎస్ నుంచి చేరికలతో రాబోయే రోజుల్లో తమ అసెంబ్లీబలం 90కి పెరుగుతుందంటున్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్లో ఉన్నారంటూ ఇప్పటికే పలుమార్లు పొలిటికల్ బాంబులు పేల్చిన బీఆర్ఎస్ నేతలు.. జాతీయ పార్టీలకు చెమటలు ఈ ఎన్నికల్లో పట్టించామంటోంది. రాష్ట్రంలో ఏం జరుగుతుందో జూన్4 తర్వాత చూడాలంటున్నారు కేటీఆర్.ఎవరి వెర్షన్ ఎలా ఉన్నా స్టేట్ పాలిటిక్స్ను ఆగస్ట్ ఫీవర్ ఆగమాగం చేసేలా కనిపిస్తోంది. ఈ వ్యవహారం ఏ మలుపు తీసుకుంటుందో చూడాలి మరి.

## కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త నిరసనకు అధినేత కేసీఆర్ పిలుపు.!



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నియోజక వర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి..ఇప్పుడు సన్న వడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడం, దగా చేయడమే నని కేసీఆర్ దుయ్యబట్టారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను ఈ సందర్భంగా అధినేత కేసీఆర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తది.? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించిందన్నారు. ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరింది. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసేవాళ్లు. ఇప్పటికీ ప్రజలు ఆగ్రహం తోనే ఉన్నారు. రైతు బంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నది. అందు కారణంగానే రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టింది. అని కేసీఆర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులపక్షాన నిలబడి కొట్లాడాలని పిలువునిచ్చారు.ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస పుచ్చుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర రైతాంగానికి భరోసా కల్పించేదిశగా నిరసన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ వడ్ల కల్లాలకాడికి బిఆర్ఎస్ శ్రేణులు పోవాలనిరైతులకు అండగా నిలవాలని బీఆర్ఎస్అధినేత పిలువునిచ్చారు.రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అధినేత కేసీఆర్ పునరుద్ఘటించారు.



# పల్లె ఓటు వెల్లువ

**ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే.. ఎన్నికల గోల ముగిసినా ఎక్కడ చూసినా ఓటరు గాలి ఎటువైపు వీచిందన్న దానిపైనే చర్చ జరుగుతోంది. దీనిఇ తోడె ఈసారి ఎన్నికల సమరం చాలా తీవ్రంగా ఉండటం పోలింగ్ భారీ ఎత్తున నమోదు కావటం సర్వత్రా మరింత చర్చలకు దారి తీస్తోందనే చెప్పక తప్పదు. గత నాలుగు విడతల్లో దేశ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కాగా ఇందుకు విరుద్ధమైన పరిస్థితి ఏపీలో కనిపించింది. ఏకంగా 82.5 శాతం వరకు పోలింగ్ శాతం నమోదె కావటంతో రాష్ట్రంలో వన్ సైడ్ వేవ్ ఉందంటూ అది తమకే అనుకూలమంటూ అధికార, ప్రతిపక్షాలు అప్పుడే తాము అధికారంలోకి రాబోతున్నారనే సంకేతాలు పంపించేస్తున్నారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీలతో జతకట్టినా సరే.. అదొక అవకాశవాదంగా కనిపిస్తోంది తప్ప, ఒక నిబద్ధతతో కూడిన ప్రయత్నంగా కనిపించట్లేదన్నది అధికార వైసిపి ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే ఓటింగ్లో దేశంలోని పలు ప్రాంతాలతో పాటు విదేశాల్లో నివసిస్తున్న తెలుగువారి ఓటు లేకుండా చేయటానికి వాలంటీర్ వ్యవస్థను, అధికార గణాన్ని అడ్డు పెట్టుకుని మరీ తొలగింపు ప్రక్రియ చివరి వరకు చేస్తునే వచ్చింది. అయితే తమ ఓటు హక్కును వదులుకోవడానికి వాళ్లెవరూ ఇష్టపడలేదు. వైసిపి కుయుక్తలపై చాలా మంది పోరాటం చేసారు. అంతెందుకు సాక్షాత్తు మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ సైతం తన స్వగ్రామంలో ఓటు తొలగింపుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినా, ఫలితం లేక పోవటంతో చివరకి న్యాయస్థానం లో పోరాడి మరి ఓటు హక్కును పొందాల్సిన పరిస్థితి. ఈ తరహాలో ఆంధ్రప్రదేశ్ వెలుపల ఉద్యోగాల నిమిత్తం వచ్చిన అనేక మంది సీమాంధ్రుల ఓట్లు తొలగించడమే కాకుండా చనిపోయినా వారి ఓట్లను పదిలంగా ఉంచడం ఇక్కడ అధికార పార్టీ లోలోన భయాలకు ఓ సూచికగానే పరిగణించాలి.**

2014 తరహాలోనే, ప్రస్తుతం హైదరాబాద్ నుంచి భారీ ఎత్తున సీమాంధ్ర ఓటర్లు స్వస్థలాల బాట పట్టడం నిజంగానే అధికార పార్టీ నేతలలో కలవర పాటుకు గురిచేసిందనటంలో సందేహం అస్సలు లేదు. 2014లో సమైక్య రాష్ట్రం విడిపోయి, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించినప్పుడు.. 'రాష్ట్రానికి ఒక అనుభవజ్ఞుడైన నాయకుడు కావాలి.' అనే వాదన బలంగా వినిపించటంతో చంద్రబాబుకు ఏపి ప్రజలు పట్టం కట్టారు. అందుకు తగ్గట్టే సోకాల్డ్ అనుభవజ్ఞుడు, విజనరీ అయిన చంద్రబాబు రాజధాని కూడా లేని రాష్ట్రంలో రాజధాని అమరావతి నిర్మాణం కోసం దాదావు 50 వేల ఎకరాలను సమీకరించడంతో పాటు ఏపీ జీవనాడైన పోలవరం ప్రోజెక్టు ను పరుగులు తీయించారు. కియా లాంటి భారీ పరిశ్రమలు ఏర్పాటుతో పాటు చిత్తూరుని ఎలక్ట్రానిక్స్ హబ్గా విశాఖలో మిలీనియం టవర్స్ ఏర్పాటు చేసి ఐటి హబ్గా తీర్చి దిద్దటంలో పక్కస్ కావటం గమనార్హం. ఓ వైపు రోడ్లు తదితర అభివృాఎద్ధి పనులు మరోవైపు ప్రయివేటు, ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలతో ఆర్థికంగా రాష్ట్ర నిలదొక్కుకునేలా చేసినా 2019 ఎన్నికల సమయంలో 'మార్పు రావాలి' అనే వాదన బలంగా ముందు కొచ్చిన వైసిపి అధినేత జగన్ తన పాదయాత్రతో ఒక్క ఛాన్స్ అంటూ చేసిన అభ్యర్థన ఫలించిందనే చెప్పాలి. ఏదో చేసేస్తాడని నమ్మితే.. ఆయన ఘోరంగా విఫలమవడం కేవలం బటన్ నొక్కి సంక్షేమ పథకాలివ్వడానికే పరిమితం కావటం, వేల కోట్లతో రహదారులు ఏర్పాటు చేసామని అవి వర్షాలకు కొట్టుకు పోయాయని చెప్పడం, తీరా చేసిన అప్పుల సొమ్ములు ఎవరి చెంతకి చెందాయని ఆలోచనలు చివరాకరికి ఇసుక, మద్యం, మైన్లు, ఇలా ప్రతి ఒక్కటి వైసిపి నేతల చేతులలోకి పోవటం ప్రజలలో ఆలోచనలు తీసుకువచ్చాయి. దీనికి తోడు ప్రతి చిన్న విషయానికి పోలీసులు చూపిన దాష్టికం ప్రజలలో గుంభనవు ఆవేదనని రగిల్చాయి. దీంతో మరో సారి మార్పు కావాలని ప్రజలు భావించారన్నది రాజకీయ విశ్లేషకులు చెవుతున్న మాట.

### 'ప్రో–జగన్ వెసర్స్ యాంటీ–జగన్'

ప్రస్తుత ఎన్నికల సమరంలో 'ప్రో–జగన్ వెసర్స్ యాంటీ–జగన్' ఇదే ట్రెండ్ నడిచింది. ఒత్తిడి చేస్తే భారత్ నుంచి వెళ్లిపోతామని వెల్లడి ఎన్నికల్లో ఈ నెరేషన్ ఏర్పడేలా చేసిన క్రెడిట్ జగన్కే దక్కుతుందని చెప్పక తప్పదు. ఈ ఐదేళ్లలో వైసిపి నేతలు జగన్ ప్రోద్బలంతో వేలకోట్లు గడించడం ఈ సారి ఎన్నికలను ఎదుర్కొనా లంటే కచ్చితంగా జనచైతన్యంతోనే సాధ్యమ న్న భావనతో చంద్రబాబు ఓటు చీలనివ్వనన్న జనసేనాని పవన్ కళ్యాణ్తో చేతులు కలిపి పొత్తులకు తెరలేపారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వంలోని బిజేపి కూడా రాష్ట్రంలో డబలింజన్ సర్కారు అంటూ చేతులు కలపడం ఎన్డిఏ కూటమి ఏర్పాటు మరోమారు సాధ్యమైంది.

### ఓటర్లకు ఏం మేలు చేస్తామో చెప్పకుండా

అన్ని పార్టీలె తమ ప్రచారంలో ఓటర్లకు ఏం మేలు చేస్తామో చెప్పకుండా, ప్రజల పట్ల తమ నిబద్ధతను వ్యక్తపరచకుండా, కేవలం ప్రత్యర్థులను టార్గెట్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఓటు వేసేందుకు స్వస్థలాలకు బయలుదేరినవాళ్లతో.. బస్సులు ఎక్కే చోట అంతా గుమిగూడినప్పుడు వారితో ముచ్చటించడం జరిగింది. ఎన్నికల్లో జగన్కు వ్యతిరేకంగా ఓటు వేసేందుకు తాము వెళ్తున్నామని కొందరు చెప్పారు. నగదు బదిలీ పథకాలకు బటన్ నొక్కడం తప్ప జగన్ చేసిందేమీ లేదన్నారు. వీరంతా ఉమ్మడి కృాఎష్ణా, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందినవారు. తమ భూముల ధరలు పడిపోయాయన్నది జగన్ పాలనపై వీరి వ్యతిరేకతకు అసలు కారణం. విశాఖ మినహా రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాలకి చెందిన అధిక శాతం ప్రజలు వైఎస్ జగన్ పాలన పట్ల సంతృాఎప్తితో ఉన్నారు.

### అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లకు మధ్య స్పష్టమైన తేడా

ఏపీ నుంచి వస్తున్న సమాచారం ప్రకారం.. రూరల్ ఓటర్లకు, విద్యావంతులైన అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లకు మధ్య స్పష్టమైన తేడా కనిపిస్తోంది. మహిళలు, మైనారిటీలు, బడుగు బలహీన వర్గాలతో సహా గ్రామీణ ప్రాంత ఓటర్లలో కొందరు మాత్రమే వైసీపీ వైవు మొగ్గుచూపినట్టు కనిపించింది. చాలా మంది తమ బిడ్డల భవిష్యత్ ఏంటన్న ప్రశ్నను తలెత్తడం గమనించదగ్గదే. ఇక పట్టణ ప్రాంత ఓటర్లు మాత్రం టీడీపీ వైవు మొగ్గుచూవుతున్నట్టు కనిపించింది.
నిజానికి తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలును జగన్ తన ప్రచారంలో వివరించారు. తాజా ఎన్నికల మేనిఫెస్టోతో మున్ముందు చేయబోయే మంచిని వారి ముందు పెట్టారు. కానీ పెద్దగా అభివృాఎద్ధి లేక పోవటంతో ప్రజలలో చేసిన అప్పులెక్కడకి పోయాయన్న చర్చ బాగా జరిగింది. కానీ కూటమి మాత్రం ప్రజలు, సంక్షేమం, అభివృాఎద్ధి ఇవేవీ పట్టించుకోకుండా కేవలం జగన్ని బటన్ నొక్కేందుకే పనికి వచ్చారంటూ విమర్శలు ప్రజలని బలంగా తాకాయి. సైకో పోవాలి.... సైకిల్ రావాలి అంటూ కూటమి ఊదరగొట్టింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్పై మంత్రులు, జగన్, సలహాదారులు తలో రకంగా మాట్లాడటం... అది కేంద్ర యాక్ట్ అని ఒకసారి , దేశంలో మేమే ప్రథమం అని ఓ సారి , ప్రజలకు ఇబ్బందులు ఏలకుండా సర్వే చేస్తామని ఓ సారి ఇలా అనేక రకాలుగా మాట్లాడటంతో చివరికి జనం భూముల్ని తాకట్టు పెట్టే పనిలో జగన్ ఉన్నారంటూ చేసిన ప్రచారం ప్రజలకు బాగా చేరువయ్యింది. అయితే జగన్ ని భూములు దోచుకునేవాడిగా కూటమి దుష్ప్రచారం చేస్తోందని. జగన్ ఫ్యామిలీని ఫ్యూడలిస్టులుగా చిత్రీకరించే ప్రయత్నం చేసిందని, అసలు కూటమికి ఎందుకు ఓటేయాలి..? పేదలకు న్యాయం చేసిన, హామీలన్నీ నెరవేర్చిన జగన్కు ఎందుకు ఓటు వేయ కూడదు..? అనే కనీస ప్రశ్నలకు సరైన సమాధానాన్ని కూటమి ఇవ్వలేక పోయిందంటూ వైసిపి ఎదురుదాడికి దిగింది. పైగా తమ మేనిఫేస్టోని ప్రజలకు చెప్పడంలో చంద్రబాబు, కూటమి సభ్యులు పూర్తిగా వైఫల్యం చెందారని కూటమి మేనిఫెస్టో పేరుకే ఉమ్మడి మేనిఫెస్టోగా మిగిలిపోయిందని, కూటమి పార్టీల్లో ఒకటైన బీజేపీ.. ఆ మేనిఫెస్టోతో తమకు సంబంధం లేదని చెప్పిందంటూ వైసిపి తన సోషల్ది మీడియాలో ఎదురుదాడులు చేసింది. దీంతో సగటు ఓటరులో చంద్రబాబు మేనిఫెస్టోపై లోని సూపర్ సిక్సె కూడా వైసిపీనే ప్రచారం చేసినట్టు కావటంతో పాటు వైసిపి మేనిఫేస్టలో తమ పాలనలో జరిగిన అభివృాఎద్ధి గురించి చెప్పడం మానేసి 99.5 శాతం హామీలు నెరవేర్చడం జరిగిందంటూ చేసిన ప్రచారం తో పలు అనుమానాలు మొదలయ్యాయి. ఎడాపెడా సిపిఎస్ రద్దు, మద్య నిషేదం, హామీలు కురిపించిన జగన్ ఈ సారి ఎన్నికలలో నవరత్నాలకు కాసింత జోడింపులు మినహా ఇంకో కొత్త పతకం లేక పోవటం, పెన్షన్లు మరో రెండేళ్ల వరకు పెంవు లేదని తేల్చి చెప్పడం తదితరాలతో వైసిపిని విశ్వసించేందుకు సగటు ఓటరు సందేహించాడు. గతంలో మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి అమలు చేసేసానంటూ చెప్పడంలో జగన్పై విశ్వసనీయతను సన్నగిల్లేలా చేసింది. పైగా మేనిఫెస్టో అమలుపై వారిలో సందేహాలు రేకెత్తించింది. చంద్రబాబును నమ్మడమంటే అనకొండ నోట్లో తల పెట్టినట్లేనని జగన్ చేసిన వ్యాఖ్యలు బాబుపై మొదలైన నెగటివిటీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తాయని అనుకున్నా వాడిన భాష వెగటు వుట్టించడంతో అసలుకే ఎసరు పెట్టిందనే చెప్పకతప్పదు.



**జిల్లాల వారీగా పోలింగ్ ఇలా**

- కోనసీమ జిల్లాలో 83.19
- అల్లూరి జిల్లాలో 63.19
- ఏలూరు జిల్లాలో 83.04
- సత్యసాయి జిల్లాలో 82.77
- చిత్తూరు జిల్లాలో 82.65
- ప్రకాశం జిల్లాలో 82.40
- బాపట్ల జిల్లాలో 82.33
- కృాఎష్ణా జిల్లాలో 82.20
- అనకాపల్లి జిల్లాలో 81.63
- ప.గో. జిల్లాలో 81.12
- నంద్యాల జిల్లాలో 80.92
- విజయనగరం జిల్లాలో 79.41
- తూ.గో.జిల్లాలో 79.31
- అనంతవురం జిల్లాలో 79.25
- ఎన్టీఆర్ జిల్లాలో 78.76
- కడప జిల్లాలో 78.72
- పల్నాడు జిల్లాలో 78.70
- నెల్లూరు జిల్లాలో 78.10
- తిరుపతి జిల్లాలో 76.83
- కాకినాడ జిల్లాలో 76.37
- అన్నమయ్య జిల్లాలో 76.12
- కర్నూల్ జిల్లలో 75.83
- గుంటూరు జిల్లాలో 75.74
- శ్రీకాకుళం జిల్లాలో 75.41
- మన్యం జిల్లాలో 75.24
- విశాఖ జిల్లాలో 65.50


**రాష్ట్ర వ్యాప్తంగా 81.3% పోలింగ్**
**పోస్టల్ బాలట్ కలువుకుంటే ఇది 83% దాటే అవకాశం ఉంది**

### ఏపీ విధ్వంసం

జగన్ ఏపీని విధ్వంసం చేశాడని .. తాము అధికారంలోకి వస్తే ఏవిధమైన అభివృాఎద్ధి పనులు చేసే విషయంలో బాబు హయాంలో జరిగిన పనులే సాక్ష్యాలుగా చూపిస్తుండటంతో ఓటర్లు సందిగ్ధంలో పడ్డారు. ఇప్పుడు అందుతున్న పథకాలతో సంతృాఎప్తిగా ఉండటమా లేక కూటమి అమలుచేస్తుందో లేదో తెలియని హామీలకై ఆరాటపడి రిస్క్ తీసుకోవడమే సరైనదన్న దానికి వచ్చేయటం వైసిపికి కొంత నష్టపరిచిందనే చెప్పాలి. అనే డైలామాలో ఓటర్లు ఉన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకుంటున్న వారు సంక్షేమ ప్రయోజనలా లేక అభివృాఎద్ధా.. ఈ రెండింటిలో దేనికి ప్రాధాన్యం ఇవ్వాలనేది జనం ముందు ప్రశ్న రావటంతో అభివృద్ధి మారుపేరైన చంద్రబా బును ఎన్నుకోవడంపైనే చర్చ నెలకొంది. పైగా చంద్రబాబు అరెస్టు సమయంలో పెట్టిన కేసులలో పస లేక పోవటం అరెస్టు తీరుతో ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు ఇప్పుడు ఓట్ల రూపంలో మారయనటానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ఎన్నారైలు, ఇతర రాష్ట్రాలలోని తెలుగు వాళ్లేననటంలో సందేహం లేదు. వీరి కారణంగానే ఎన్నడు లేనంతగా ఓటు పోటెత్తి ఏకంగా 82.5 శాతానికి చేరిందనే చెప్పాలి. . మరోవైపు, టీడీపీ–జనసేన పొత్తుతో కమ్మ, కావు ఓట్లు గంపగుత్తగా కూటమికే పడుతాయన్న లెక్కలు కూడా తప్పేలా ఉన్నాయి. టీడీపీ–జనసేన మధ్య కమ్మ–కావు సామాజిక వర్గాల ఓట్ల బదిలీ జరిగినట్టే కనిపిస్తోంది. . విశాల ప్రయోజనాల కోసం పరిమిత సీట్లలో పోటీ చేయటం తొలుత విముఖత కనిపించినా, తరువాత ఏపి ప్రయోజనాల కోసం తప్పనిస్ధితి అంటూ కూటమికి జేజేలు కొట్టారు.

**– ఎంవిఎస్ సత్య, హైదరాబాద్**





## టీమిండియా కోచ్‌గా మాజీ సీఎస్‌కే ప్లేయర్.. ధోనీ సిఫార్సు!



భారత జట్టు ప్రధాన కోచ్ పదవికి బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ పదవిపై ఆసక్తి కలిగినవారు మే 27, సాయంత్రం 6 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం బీసీసీఐ ప్రకటన విడుదల చేసింది. ద్రవిడ్ తర్వాత టీమిండియా కోచ్ బాధ్యతలను ఎవరు చేపడతారనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

కోచ్ పదవి రేసులో భారత మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. మరోవైపు రవిశాస్త్రికి తిరిగి కోచ్ బాధ్యతలు కట్టబెట్టే అవకాశాలూ ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. అయితే విదేశీ క్రికెటర్పై బీసీసీఐ ఆసక్తిగా ఉందని తాజా సమాచారం. ఆ మాజీ ఆటగాడు భారత జట్టు కోచ్ పదవికి దరఖాస్తు చేస్తే అతన్నే ఎంపిక చేయాలని బీసీసీఐ భావిస్తుందని తెలుస్తోంది. టీమిండియాకు కొత్తగా ఎంపికయ్యే ప్రధాన కోచ్ పదవి కాలం మూడున్నరేళ్లు ఉంటుంది. 2027 డిసెంబర్ 31 వరకు కొనసాగుతారు. ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్గా ఉన్న రాహుల్ ద్రవిడ్ పదవి కాలం రానున్న టీ20 ప్రపంచకప్ 2024తో ముగియనుంది. వాస్తవానికి 2023 వన్డే ప్రపంచకప్ అనంతరమే ద్రవిడ్ పదవి కాలం ముగిసింది. కానీ పొట్టి కప్పు దృష్టిలో పెట్టుకుని ద్రవిడ్ పదవీ కాలాన్ని పొడగించారు.భారత జట్టును రాహుల్ ద్రవిడ్ గొప్పగా నడిపించాడు. యువ ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ సీనియర్లను సమన్వయం చేసుకుంటూ గొప్ప ఫలితాలు రాబట్టాడు. ద్రవిడ్ స్థానంలో వచ్చే కోచ్ కూడా అదే తరహాలో టీమిండియాను నడిపించాలని బీసీసీఐ భావిస్తుంది. ఈ నేపథ్యంలో కోచ్గా అనుభవం ఉన్నవారికి పెద్దపీట వేయాలని చూస్తోంది. ప్రస్తుత చెన్నై సూపర్ కింగ్స్ కోచ్, న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ స్టీఫెన్ ఫ్లెమింగ్ను టీమిండియా కోచ్గా ఎంపిక చేయాలని ప్లాన్ చేస్తోంది.

అయితే భారత జట్టు కోచ్ పదవికీ ఫ్లెమింగ్ దరఖాస్తు చేస్తాడా లేదా అనేది అసలు ప్రశ్న. ఒకవేళ ఫ్లెమింగ్ సముఖత చూపించకపోతే ధోనీతో ఓ మాట చెప్పించే యోచనలోనూ బీసీసీఐ ఉందని తెలుస్తోంది. అప్పటికీ ఫ్లెమింగ్ కోచ్ పోస్టు అప్లై చేయకపోతే వీవీఎస్ లక్ష్మణ్ను ఎంపిక చేసే అవకాశం ఉంది.

# గుడ్ న్యూస్.. ఫ్రీగా మ్యాచ్‌లు చూడొచ్చు!




మరో 17 రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఈ మహా సమరానికి అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మొత్తం 20 దేశాల మధ్య ఈసారి టీ20 ప్రపంచకప్ జరగనుంది. బరిలో దిగే జట్లను నాలుగు గ్రూప్లుగా విభజించారు. టీమిండియా తమ గ్రూప్ స్టేజ్ మ్యాచ్లన్నీ అమెరికాలో ఆడనుంది.

గ్రూప్-ఏలో ఇండియా, పాకిస్థాన్తో పాటు ఐర్లాండ్, కెనడా, యూఎస్ఏ ఉన్నాయి. భారత కాలమాన ప్రకారం రాత్రి 8 గంటలకు మన గ్రూప్ స్టేజ్ మ్యాచ్లు ప్రారంభం కానున్నాయి. జూన్ 5న ఐర్లాండ్తో టీమిండియా మొదటి మ్యాచ్ను ఆడనుంది. స్థానికంగా ఉదయం 9.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

జూన్ 9న పాకిస్థాన్తో, జూన్ 12న ఆతిథ్య జట్టు అమెరికాతో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్లన్నీ న్యూయార్క్ వేదికగా జరగనున్నాయి. జూన్ 15న కెనడాతో భారత్ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఫ్లోరిడా వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ స్థానికంగా ఉదయం 10.30 గంటలకు మొదలవుతుంది. లీగ్ స్టేజ్లో క్వాలిఫై అయిన అనంతరం టీమిండియా సూపర్-8 దశలో అడుగుపెడుతుంది.

ఇక భారత్ కోసం ఐసీసీ స్పెషల్ ఏర్పాట్లు చేసింది. టీమిండియా సెమీఫైనల్కు చేరితే గయానాలో మ్యాచ్ జరుగుతుందని ఐసీసీ ప్రకటించింది. సూపర్-8లో టాప్-4లో నిలిస్తే జూన్ 27న జరిగే సెమీస్లో భారత్ పాల్గొంటుందని చెప్పింది. జూన్ 26న ట్రినిడాడ్లో ఆరంభమయ్యే తొలి సెమీస్తో పోలిస్తే రెండో సెమీస్ను భారత కాలమానానికి అనుగుణంగా ఏర్పాటు చేసింది. ఈ మ్యాచ్ రాత్రి 8.30కు మొదలు కానుంది.

కాగా, సెమీస్కు రిజర్వ్ డే లేదు. కానీ మ్యాచ్ పూర్తి చేసేందుకు నాలుగు గంటల అదనపు సమయం ఉంటుంది. అయితే క్రికెట్ అభిమానులకు డిస్నీ హాట్స్టార్ గుడ్న్యూస్ చెప్పింది. టీ20 వరల్డ్ కప్ ప్రపంచకప్ను మొబైల్లో ఫ్రీగా చూడొచ్చని వెల్లడించింది. ఫోన్లో వీక్షించడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. బాలీవుడ్ ప్రముఖ నటుడు కార్తీక్ ఆర్యన్తో ఫ్రీ పోస్టర్ను హాట్స్టార్ రిలీజ్ చేసింది. 'ఫ్రీ ఫర్ ఆల్.. హర్ మ్యాచ్ హర్ బాల్' అని క్యాప్షన్ దానికి రాసుకొచ్చింది.

## ప్లేఆఫ్స్‌పై కర్చీఫ్ వేసిన సన్‌రైజర్స్?



ఐపీఎల్ 2024 సీజన్ ముగింపుకొచ్చేసింది. లీగ్స్ దశలో ఇంకొన్ని మ్యాచ్లే మిగిలివున్నాయి. ఢిల్లీ కేపిటల్స్ మినహా మిగిలినవన్నీ కూడా తమ చివరి మ్యాచ్లను ఆడుతున్నాయి. ఢిల్లీ కేపిటల్స్ తన చిట్టచివరి మ్యాచ్ను ఆడేసింది. లీగ్స్ దశలో అన్ని మ్యాచ్లనూ ఆడేసిన మొట్టమొదటి జట్టు అదే.

తన సొంత గడ్డపై జరిగిన మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్స్పై విజయదుందుభి మోగించింది. గెలుపుతో ఈ సీజన్కు ముగింపు పలికింది. మంగళవారం రాత్రి ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్స్ను 19 పరుగుల తేడాతో మట్టికరిపించింది రిషభ్ సేన. తొలుత బ్యాటింగ్కు నిర్ణీత 20 ఓవర్లల్లో నాలుగు వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. అనంతరం లక్నోను 189 పరుగులకు కట్టడి చేయగలిగింది.

పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, సన్రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఇంకా రెండేసి చొప్పున మ్యాచ్లు ఉన్నాయి. నేడు పంజాబ్ కింగ్స్- రాజస్థాన్ రాయల్స్ తలపడనున్నాయి. గువాహటి దీనికి వేదిక. ఈ సాయంత్రం 7: 30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. రాజస్థాన్ రాయల్స్ ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరడం, గెలిచినా పంజాబ్ కింగ్స్కు పెద్దగా ఉపయోగపడకపోవడం ఈ మ్యాచ్ ప్రత్యేకత.

ఈ నెల 19వ తేదీన లీగ్స్లో తన చిట్టచివరి మ్యాచ్ ఆడబోతోంది పంజాబ్ కింగ్స్. సన్రైజర్స్ హైదరాబాద్ను ఢీ కొట్టనుంది. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం దీనికి ఆతిథ్యాన్ని ఇవ్వనుంది. సన్రైజర్స్కు కూడా ఇదే చివరి మ్యాచ్. అంతకంటే ముందు ఈ నెల 16వ తేదీన గుజరాత్ టైటాన్స్తో లీగ్స్ ఆడాల్సి ఉంది.

సన్రైజర్స్ మాటెలా ఉన్నప్పటికీ- పంజాబ్ కింగ్స్ తుదిజట్టులో మాత్రం భారీగా మార్పులు ఉండొచ్చు. సగానికి సగం కొత్త ముఖాలు కనిపించవచ్చు. ఆ ఫ్రాంఛైజీ తరఫున ఆడుతున్న ఓవర్సీస్ ప్లేయర్లందరూ టీ20 వరల్డ్ కప్ 2024 సన్నాహకాల కోసం తమ దేశాలకు వెళ్లిపోనున్నారు.

కగిసో రబడ- దక్షిణాఫ్రికాతో పాటు ఇంగ్లాండ్ ప్లేయర్లు సామ్ కుర్రన్, జానీ బెయిర్ స్టో, లియామ్ లివింగ్స్టన్, క్రిస్ వోక్స్.. తమ దేశాలకు తిరుగుముఖం పట్టనున్నారు. వారి స్థానంలో రిజర్వుడ్ ప్లేయర్లను ఆడించనుంది పంజాబ్ కింగ్స్. కెప్టెన్ శిఖర్ ధావన్.. ఇదివరకే జట్టుకు దూరం అయ్యాడు. చెప్పుకోదగ్గ స్టార్లు లేని పంజాబ్ కింగ్స్పై అలవోకగా విజయం సాధించడం సన్రైజర్స్కు దాదాపు ఖాయమైనట్టే.

# కోహ్లీ రికార్డు సృష్టించిన బాబర్ ఆజమ్




పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్.. అరుదైన రికార్డును నెలకొల్పాడు. ఇప్పటివరకు టీమిండియా బ్యాటింగ్ మెషీన్ విరాట్ కోహ్లీ పేరు మీద ఉండే రికార్డును బ్రేక్ చేశాడు. ఈ కేటగిరీలో టాపర్గా నిలిచాడు బాబర్ ఆజమ్. పాకిస్తాన్ విరాట్ కోహ్లీగా తనకు ఉన్న పేరును నిలబెట్టుకున్నాడు.టీ20 ఇంటర్నేషనల్లో అత్యధికంగా హాఫ్ సెంచరీలు చేసిన రికార్డు ఇప్పటివరకు విరాట్ కోహ్లీ పేరు మీద ఉండేది. మొత్తంగా 38 అర్ధ సెంచరీలను బాదాడు కోహ్లీ. 117 మ్యాచ్లల్లో 109 ఇన్నింగ్సల్లో కోహ్లీ 38 అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ కలిపి 4,037 పరుగులు చేశాడు. అతని వ్యక్తిగత అత్యధిక పరుగులు 122 నాటౌట్. టీ20 ఇంటర్నేషనల్సల్లో కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 51.75. స్ట్రైకింగ్ రేట్ 138.15గా నమోదైంది. 361 సిక్సర్లు, 117 బౌండరీలు సాధించాడు. తాజాగా ఈ హాఫ్ సెంచరీల రికార్డును బాబర్ ఆజమ్ కొల్లగొట్టాడు. టీ20 ఇంటర్నేషనల్సల్లో 39 అర్ధ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాటర్గా నిలిచాడు. ఐర్లాండ్పై మూడు మ్యాచ్ల టీ20 సిరీస్ అతను ఈ ఘనతను సాధించాడు. చివరి టీ20లో 42 బంతుల్లో అయిదు సిక్సర్లు, ఆరు ఫోర్లతో 75 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్లో పాకిస్తాన్ గెలిచింది.

డబ్లిన్లో జరిగిన ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్కు దిగిన ఐర్లాండ్.. నిర్ణీత 20 ఓవర్లల్లో ఏడు వికెట్ల నష్టానికి 178 పరుగులు చేయగా.. 17 ఓవర్లల్లోనే ఈ లక్ష్యాన్ని ఛేదించింది పాకిస్తాన్. నాలుగు వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. బాబర్ ఆజమ్ కెప్టెన్సీ ఇన్నింగ్ ఆడాడు. అతనే టాప్ స్కోరర్. మహ్మద్ రిజ్వాన్ 38 బంతుల్లో మూడు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 56 పరుగులు చేశాడు. టీ20 ఇంటర్నేషనల్లో బాబర్ ఆజమ్ రికార్డులు దాదాపుగా కోహ్లీతో సమానంగా ఉండటం విశేషమే మరి. ఆజమ్ కూడా 117 మ్యాచ్లు ఆడాడు. 110 ఇన్నింగ్సల్లో 39 హాఫ్ సెంచరీలు కొట్టాడు. అతని వ్యక్తిగత అత్యధిక పరుగులు కూడా కోహ్లీ లాగే 122. మూడు సెంచరీలు ఉన్నాయి అతని టీ20 కెరీర్లో. స్ట్రైక్ రేట్ 129.97. బ్యాటింగ్ యావరేజ్ 41.19.

## టీమిండియా హెడ్ కోచ్ పదవి వద్దే వద్దు..!!



భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్.. ఇక మాజీ కానున్నారు. ఆయన స్థానంలో కొత్త కోచ్ కోసం భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ అన్వేషణ మొదలు పెట్టింది. టీ20 వరల్డ్ కప్ 2024 తరువాత దీనికి సంబంధించిన ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయనుంది.ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ ఆడబోతోంది టీమిండియా. ఈ నెల 27వ తేదీన ఐపీఎల్ ఫైనల్స్ ముగిసిన వారం రోజుల తరువాత అంటే జూన్ 2వ తేదీన టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ ఆరంభం కానుంది. 29వ తేదీ వరకు కొనసాగుతుంది. ఐపీఎల్ 2024 సీజన్లో ప్లేఆఫ్స్, ఫైనల్స్ ఆడబోయే ఫ్రాంఛైజీల ప్లేయర్లు మినహా టీమిండియాకు ఎంపికైన మిగిలిన క్రికెటర్లు ఈ నెల 24వ తేదీన వెస్టిండీస్కు బయలుదేరి వెళ్లే అవకాశం ఉంది. ఈ టీ20 వరల్డ్ కప్ ఫలితం ఎలా ఉన్నప్పటికీ- రాహుల్ ద్రావిడ్కు మాత్రం ఉద్వాసన తప్పదు.రాహుల్ ద్రావిడ్ కాంట్రాక్ట్ ముగిసిన అనంతరం దాన్ని రెన్యూవల్ చేయదలచుకోలేదు బీసీసీఐ. టీమిండియాకు కొత్త హెడ్ కోచ్ ఎంపిక ప్రక్రియ మొదలు పెట్టింది. దీనికోసం దరఖాస్తులను ఆహ్వానించింది కూడా. హెడ్ కోచ్ పదవిపై ఆసక్తి గల వారు తమ దరఖాస్తులను దాఖలు చేయడానికి చివరి తేదీ ఈ నెల 27. సాయంత్రం 6 గంటల్లోగా బీసీసీఐకి తమ దరఖాస్తులను పంపించాల్సి ఉంటుంది.ఈ హెడ్ కోచ్ పదవికి ఫుల్ డిమాండ్ ఉంటుందని ఆశించినప్పటికీ.. దానికి భిన్నమైన వాతావరణం నెలకొంది. టీమిండియా మాజీ ప్లేయర్లు, స్వదేశీ ఆటగాళ్లెవరూ కూడా పెద్దగా హెడ్ కోచ్ పదవిపై ఆసక్తి చూపట్లేదు. దరఖాస్తు దాఖలు చేసుకునే విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తోన్నారు. హైదరాబాద్కు చెందిన మాజీ టెస్ట్ ప్లేయర్ వీవీఎస్ లక్ష్మణ్ సైతం హెడ్ కోచ్ పదవిపై ఏ మాత్రం ఆసక్తిగా ఉండట్లేదని తెలుస్తోంది. ఇదివరకు తాత్కాలికంగా టీమిండియాకు హెడ్ కోచ్గా పని చేసిన అనుభవం ఉందాయనకు. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి చీఫ్గా వ్యవహరిస్తోన్నారు లక్ష్మణ్. దీన్ని కాదనుకుని హెడ్ కోచ్గా దరఖాస్తు దాఖలు చేయడానికి పెద్దగా ఆసక్తి చూపట్లేదు.రాహుల్ ద్రావిడ్ సైతం మరోసారి ఇదే పదవికి అప్లికేషన్ పెట్టడానికీ ఇంట్రస్ట్గా లేరు. ఒకసారి హెడ్ కోచ్గా చేసిన వారు మరోసారి అదే పదవికి అప్లై చేయకూడదనే నిబంధన అంటూ బీసీసీఐలో ఏదీ లేదు. కావాలనుకుంటే రాహుల్ ద్రావిడ్ కూడా ఈ పోస్టుకు మళ్లీ అప్లై చేసుకోవచ్చంటూ బీసీసీఐ స్పష్టం చేసింది కూడా. అయినప్పటికీ- ద్రావిడ్ మాత్రం దూరంగా ఉండాలనే నిర్ణయించుకున్నారు.

## డివిలియర్స్.. నీ గొప్పేంటి?
## భారత ప్లేయర్‌పై విమర్శలా?



ముంబై ఇండియన్స్ నయా కెప్టెన్ హార్దిక్ పాండ్యపై విమర్శలు చేసిన విదేశీ మాజీ ఆటగాళ్లు ఏబీ డివిలియర్స్, కెవిన్ పీటర్సన్పై భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ మండిపడ్డాడు. ఇతరులను విమర్శించే ముందు తమ ట్రాక్ రికార్డును చూసుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. పోలిక అంటే అర్ధవంతంగా ఉండాలని, నారింజలతో ఆపిల్స్ను పోల్చకూడదని గంభీర్ ఎద్దేవా చేశాడు.ట్రేడింగ్లో హార్దిక్ గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్కు వచ్చిన విషయం తెలిసిందే. అంతేగాక రోహిత్ శర్మ స్థానంలో ముంబై జట్టు పగ్గాలు అందుకున్నాడు. కానీ ముంబైను ప్లేఆఫ్స్కు చేర్చలేకపోయాడు. దీంతో హార్దిక్పై కొందరు అభిమానులతో పాటు కొందరు మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. దీని గురించి గంభీర్ ఓ ఇంటర్వ్యూలో స్పందించాడు. హార్దిక్కు అండగా నిలిచి డివిలియర్స్, పీటర్సన్పై నేరుగా మండిపడ్డాడు.

"నిపుణులు ఏం చెబుతున్నారనేది ముఖ్యం కాదు. ఏదో ఒకటి చెప్పడమే వారి పని. నా దృష్టిలో జట్టు ప్రదర్శన ఆధారంగా కెప్టెన్సీని అంచనా వేయాలి. ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ గొప్ప ప్రదర్శన చేస్తే హార్దిక్ను అందరూ ప్రశంసించేవారు. కానీ ముంబై పేలవ ప్రదర్శన చేసింది. దీంతో హార్దిక్ గురించి మాట్లాడుతున్నారు""హార్దిక్ ఇతర ఫ్రాంచైజీ నుంచి తిరిగి ముంబై గూటికి చేరుకున్నాడనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. హార్దిక్కు తగినంత సమయం ఇవ్వాలి. గుజరాత్ టైటాన్స్ను రెండేళ్లు నడిపించిన హార్దిక్ నుంచి ఒక్కసారి ముంబై తరఫున గొప్ప ఫలితాన్ని అంచనా వేయలేం. అయితే అతను అంచనాలను అందుకోగలడు. కానీ ఈ సందర్భంలో అందుకోలేకపోయాడు. అతనికి కాస్త టైమ్ ఇవ్వాలి""ప్రతి రోజు, ప్రతి మ్యాచ్, ప్రతి షాట్ను జడ్జ్ చేయడం సరికాదు. ఎవరైతే హార్దిక్ను విమర్శిస్తున్నారో వాళ్ల కెప్టెన్సీ రికార్డును ఒక్కసారి గమనించండి. అది ఏబీ డివిలియర్స్ అవ్వొచ్చు, కెవిన్ పీటర్సన్ అవ్వొచ్చు. వాళ్లు సారథిగా ఏం గొప్పలు సాధించారు? ఇతర కెప్టెన్ల కంటే చెత్త రికార్డు కలిగి ఉన్నారు. కాబట్టి నారింజలను నారింజలతో పోల్చండి.

## ఊరందరిదీ ఒక దారైతే.. పాకిస్తాన్‌ది మరో దారి




ఐపీఎల్ 2024 ముగిబోతోంది. ఈ నెల 27వ తేదీన ఫైనల్. దీని తరువాత టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ మొదలు కానుంది. సుమారు నెల రోజుల పాటు ఉర్రూతలూగించనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.

జూన్ 2వ తేదీన టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ ఆరంభం కానున్న విషయం తెలిసిందే. 29వ తేదీ వరకు కొనసాగుతుంది. వెస్టిండీస్, అమెరికా.. సంయుక్తంగా ఈ మెగా ఈవెంట్ను నిర్వహిస్తోన్నాయి. ఈ రెండు దేశాలు కలిపి మొత్తంగా ఏడు స్టేడియాల్లో మ్యాచ్లు షెడ్యూల్ కానున్నాయి.

తొలి సగం మ్యాచ్లు వెస్టిండీస్లోని ఆంటిగ్వా అండ్ బార్బుడా, బార్బడోస్, గయానా, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్, ట్రినిడాడ్ అండ్ టొబాగోల్లో మ్యాచ్లు జరుగనున్నాయి. మిగిలిన సగం మ్యాచ్లు- అమెరికాలోని డల్లాస్, ఫ్లోరిడా, న్యూయార్క్ స్టేడియాల్లో నిర్వహించనుంది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్. ట్రినిడాడ్, గయానాల్లో రెండు సెమీ ఫైనల్స్, బార్బడోస్లో ఫైనల్ మ్యాచ్ జరుగనుంది.ఈ సారి ఏకంగా 20 జట్లు ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2024లో ఆడబోతోన్నాయి. భారత్ సహా అన్ని దేశాల క్రికెట్ బోర్డులు కూడా ఈ టీ20 వరల్డ్ కప్లో ఆడబోయే జట్లను ఇప్పటికే ప్రకటించాయి కూడా. ఐపీఎల్ 2024 సీజన్లో ప్లేఆఫ్స్, ఫైనల్స్ ఆడబోయే ఫ్రాంఛైజీల ప్లేయర్లు మినహా టీమిండియాకు ఎంపికైన మిగిలిన క్రికెటర్లు ఈ నెల 24వ తేదీన వెస్టిండీస్కు బయలుదేరే అవకాశం ఉంది.

అన్ని దేశాల క్రికెట్ బోర్డులు కూడా తమ జట్లను ప్రకటించాయి.. ఒక్క పాకిస్తాన్ తప్ప. టీ20 వరల్డ్ కప్ ఆడబోయే జట్టును ఇప్పటివరకూ వెల్లడించలేదు. ఇంకా చెప్పాలంటే అసలు టీమ్ సెలెక్షన ప్రాసెస్నే మొదలు పెట్టలేదు. వరల్డ్ కప్ కోసం జట్టును ఇంకా అనౌన్స్ చేయని దేశం ఏదైనా ఉందంటే అది పాక్ ఒక్కటే.దీనిపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మాజీ ఛైర్మన్ రమీజ్ రజా స్పందించారు. ఎందుకు జట్టును ప్రకటించడంలో పీసీబీ ఇబ్బందులు పడుతున్నదో అర్థం కావట్లేదని వ్యాఖ్యానించారు. లెఫ్ట్ అండ్ రైట్ హ్యాండ్ బ్యాటింగ్ కాంబినేషన్ను చక్కగా హ్యాండిల్ చేయగల బ్యాటర్లు జట్టులో ఉన్నారని, అయినప్పటికీ సెలెక్షన్లో ఆచితూచి నిర్ణయం తీసుకుంటోందని అన్నారు.ప్రతి ప్లేయర్ కూడా ట్రయల్స్లో ఉన్నట్లే కనిపిస్తోందని చెప్పారు రమీజ్ రజా. బౌలర్లు ఒత్తిడికి గురవుతున్నారని, వరల్డ్ కప్లో దాన్ని అధిగమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఐర్లాండ్పై మూడు మ్యాచ్ల సిరీస్ సందర్భంగా హసన్ అలీ అవుట్ అయిన విధానం, ఫ్లాట్ పిచ్లపై మహ్మద్ అమీర్ ఆటతీరు తనను నిరాశ పరిచిందని చెప్పారు.

జట్టులో అబ్బాస్ అఫ్రిది రోల్ ఏమిటో తెలియట్లేదని రమీజ్ రజా అన్నారు. వరల్డ్ కప్ ఆడబోయే టీమ్ను ఎంత త్వరగా ప్రకటించ గలిగితే అంత మంచిదని చెప్పుకొచ్చారు. ఐర్లాండ్ సిరీస్లో బాబర్ ఆజమ్ స్ట్రైక్ రేట్ అద్భుతంగా ఉందని కితాబిచ్చాడు. ఐర్లాండ్ బౌలింగ్ లైనప్ బలహీనంగా ఉన్నప్పటికీ.. ఆజమ్ ఆడిన తీరు ఎలాంటి బౌలర్నయినా చుక్కలు చూపించేలా ఉందని పేర్కొన్నాడు.

## సచిన్ సెక్యూరిటీ గార్డ్ ఆత్మహత్య!



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వ్యక్తిగత సెక్యూరిటీ సిబ్బంది ఒకరు తుపాకీతో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడటం కలకలం సృష్టిస్తోంది. స్టేట్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్ అయిన ప్రకాశ్ కాప్డే (39).. సచిన్ వీవీఐపీ సెక్యూరిటీలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆయన ఇటీవలే విధులకు సెలవు పెట్టి స్వగ్రామానికి వెళ్లాడు. ప్రస్తుతం ఇంటి దగ్గరే ఉంటున్నాడు.

ఈ క్రమంలో బుధవారం ఉదయం తన వద్ద ఉన్న సర్వీస్ గన్తో మెడపై కాల్చుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆయన్ని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కానీ ప్రకాశ్ అప్పటికే మృతి చెందాడు. ప్రకాశ్ ఆత్మహత్యపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. కాగా, వ్యక్తిగత కారణాలతోనే ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రకాశ్ తల్లిదండ్రులు, భార్యా పిల్లలు, సన్నిహితులు, స్నేహితులను ప్రశ్నిస్తున్నారు. వీవీఐపీ సెక్యూరిటీ సిబ్బంది ఆత్మహత్యకు పాల్పడటంతో ఎస్ఆర్పీఎఫ్ కూడా దర్యాప్తు చేస్తోంది.

## 'డబుల్ ఇస్మార్ట్' దిమాకికిరికిరి టీజర్

ఉస్తాద్ రామ్ పోతినేని, సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్కి సీక్వెల్తో అలరించబోతున్నారు. టైటిల్ సూచించినట్లుగా 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం ప్రీక్వెల్కు రెట్టింపు మ్యాడ్ నెస్ గా ఉండబోతోంది. డైనమిక్ స్టార్ రామ్కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ 'డబుల్ ఇస్మార్ట్' దిమాకికిరికిరి టీజర్ విడుదల చేశారు. హైదరాబాద్లోని ఒక ల్యాబ్లో ఉన్న హీరో పాత్రను తన చుట్టూ ఉన్న కొంతమంది శాస్త్రవేత్తలతో వివరించే వాయిస్ఓవర్తో టీజర్ ప్రారంభమైంది. రామ్ ఉస్తాద్ ఇస్మార్ట్ శంకర్ అలియాస్ డబుల్ ఇస్మార్ట్గా అదరగొట్టారు. అతను కిరాక్ అమ్మాయిలతో ఫ్లర్ట్ చేస్తాడు, ఖతర్నాక్ బీట్ కోసం అడుగులు వేస్తాడు. కావ్యా థాపర్ కథానాయికగా పరిచయమైంది. సంజయ్ దత్ బిగ్ బుల్ గా పవర్ ఫుల్ ఎంట్రీ ఇచ్చాడు. క్లైమాక్స్ అద్భుతంగా వుంది. ఇస్మార్ట్ శంకర్ మాదిరిగానే, డబుల్ ఇస్మార్ట్ కూడా స్పిరిచ్యువల్ టచ్ కూడిన మ్యాసీవ్, యాక్షన్-ప్యాక్డ్ క్లైమాక్స్ సీక్వెన్స్లు ఉండబోతున్నాయి. అద్భుత శివలింగం, క్లైమాక్స్ ఫైట్ జరిగే భారీ జనసమూహం గూస్బంప్లను తెప్పించింది. టీజర్ ఖచ్చితంగా డబుల్ ఇంపాక్ట్తో ఇస్మార్ట్ మ్యాడ్ నెస్ని రగిల్చింది. ప్రేక్షకులకు డబుల్ డోస్ యాక్షన్, ఎంటర్టైన్మెంట్, మాస్ ఉల్లాసాన్ని ఆస్వాదించారు. పూరి జగన్నాథ్ మరోసారి తన హీరోని బెస్ట్ స్టైలిష్, మాస్ , యాక్షన్-ప్యాక్డ్ అవతార్లో ప్రజెంట్ చేశారు. యూనిక్ హైదరాబాదీ యాసలోని వన్-లైనర్లు ఆద్యంతం అలరించాయి. అతని టేకింగ్ చాలా స్టైలిష్గా ఉంది. కంటెంట్ డబుల్ యాక్షన్, డబుల్ ఎనర్జీ ,డబుల్ ఫన్తో టైటిల్కు అనుగుణంగా వుంది. రామ్ డబుల్ ఇస్మార్ట్గా రెట్టింపు నైపుణ్యంతో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. అతని ఎనర్జిటిక్ యాక్టింగ్, ఆన్ స్క్రీన్ చర్మిష్మా ఎక్స్ ట్రార్డినరీ గా వుంది.



## టెర్రిఫిక్‌గా దక్షిణ ట్రైలర్



మంత్ర , మంగళ సినిమాల తో తెలుగు చలన చిత్ర రంగంలో లేడీ ఓరియెంటెడ్ మూవీస్ కి ఒక ట్రెండ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ ఓషో తులసిరామ్ మళ్ళీ దక్షిణ మూవీ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు . కల్ట్ కాన్సెప్ట్స్ మూవీ బ్యానర్ నిర్మాణం లో అశోక్ షిండే నిర్మాత గా కబాలి ఫేమ్ సాయి ధన్సిక కథనాయాకిగా మహాభారత్ మర్డర్స్ ఫేమ్ రిషవ్ బసు మరొక ముఖ్య పాత్రలో నటించారు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్ర గ్లిమ్స్‌కు విశేష స్పందన లభి ంచింది, లేటెస్ట్ గా ఈ మూవీ ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు బుచ్చిబాబు విడుదల చేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబు మాట్లాడుతూ... ఈ మధ్య కాలం లొ నన్ను బయపెట్టిన ట్రైలర్ ఇదే అని మళ్ళీ తులసి రామ్ గారు టాలీవుడ్‌కి మరో ట్రెండ్ సెట్టర్ సైకో థ్రిల్లర్ ని దక్షిణ సినిమాతో ఇవ్వబోతున్నారు అంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాతల తో పాటు చిత్ర బృందం పాల్గొన్నది. దక్షిణ సినిమా సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది, నెక్స్ట్ ఏం జరుగుతుంది అనే సస్పెన్స్ ప్రేక్షకుల్లో ఉత్కంఠ రేపుతోందని త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని చిత్ర నిర్మాత అశోక్ షిండే తెలిపారు.

## 'బడ్డీ' ఫస్ట్ లిరికల్



అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ బడ్డీ. గాయత్రి భరద్వాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజాకో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కుతోంది. బడ్డీ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'ఆ పిల్ల కనులే..' రిలీజ్ చేశారు. హిప్ హాప్ తమిళ ఈ పాటను బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. సాయి హేమంత్ లిరిక్స్ అందించగా హిప్ హాప్ తమిళ తో కలిసి సంజిత్ హెగ్డే, ఐరా, విష్ణు ప్రియ రవి పాడారు. 'ఆ పిల్ల కనులే, చూశాక తననే ఊహల్లో ఎగిరే మైకంలో మునిగే, మైకంలో తేలే, మబ్బులు తాకే, ఇద్దరి కథ ఇక మొదలాయే, నింగి నేల కలిశాయో, ఊసులేవో పలికాయో..' అంటూ మంచి రొమాంటిక్ నెంబర్‌గా సాగు తుందీ పాట. చిత్రీకరణ పూర్తి చేసుకున్న బడ్డీ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రిలీజ్ డేట్ ను త్వరలో అనౌన్స్ చేయబోతున్నారు.

## ప్రేక్షకులు కరువయ్యారు

రాష్ట్రంలో సినిమా థియోటర్లకు తాళాలు వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలతో పాటుగా ఓవైపు ఐపీఎల్ సాగుతుండటం, వచ్చేనెల 2 నుంచి మినీ వరల్డ్కప్ మొదలుకానుండటంతో సినిమాలకు వెళ్లే ప్రేక్షకులు కరువయ్యారు. దీంతో చాలా సినిమా థియోటర్లు ఖాళీగా ఉన్నాయి. దీంతో తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియోటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో పది రోజుల పాటు థియోటర్లను మూసేస్తున్నట్లు అత్యవసర ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అక్యుపెన్సీ తక్కువ ఉండటం, నిర్వ హణ ఖర్చులు పెరుగడంతో సింగిల్ స్క్రీన్ థియోటర్ల యాజమాన్యాలు తాత్కాలిక విరా మం ప్రకటించాయి. శుక్రవారం నుంచి వచ్చే పది రోజులు సింగిల్ స్క్రీన్ థియోటర్లలో ఎలాంటి షోలు వేయవద్దని థియోటర్స్ అసోషియేషన్ నిర్ణయం తీసుకున్నది. ఎన్నికలతో పాటుగా ఐపీఎల్ ప్రభావంతో పెద్ద సినిమాలు విడుదల కావడం లేదు. చిన్న చిన్న సినిమాలు వచ్చినా.. వాటిని ప్రేక్షకులు ఆదరించడం లేదు. దీంతో సినిమా హాళ్లలో నిజంగానే ఈగలు కొట్టుకునే పరిస్థితులు దావురించాయి. కొంత పెద్ద నగరాలతో పోలిస్తే.. ఇది చిన్న పట్టణాలు, మండలాల్లో మరింత ప్రభావం చూపించాయి. ఫలితంగా పది రోజులు థియోటర్లకు తాళాలు వేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఎల్లుండి నుంచి రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియోటర్లలో సినిమాలు ఆడవు.



## పింక్ బ్యూటీ



వాల్తేరు వీరయ్య చిత్రంలో ఐటెం సాంగ్తో పాటు పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా సౌత్ ప్రేక్షకులకు సుపరిచితం అయిన బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు మోడల్‌గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో, కమర్షియల్స్ యాడ్స్లో నటించి మెప్పించింది. మిస్ దివా యూనివర్స్ 2015 టైటిల్ ను గెలుచుకున్న నేపథ్యంలో మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. మిస్ యూనివర్స్ 2015లో ఛాన్స్ సొంతం చేసుకోలేక పోయింది. అయితే సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. అందాల ఆరబోత విషయంలో ఏమాత్రం తగ్గకుండా పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా మరోసారి నెట్టింట షేర్ చేసిన అందాల ఫోటో షూట్ అందరి దృష్టిని ఆకర్షి స్తుంది. పింక్ డ్రెస్‌లో విభిన్నమైన లుక్‌తో చూపరులను కట్టిప డేస్తుంది. సాధారణంగా పింక్‌లో ముద్దుగుమ్మలు మరింత అందంగా కనిపిస్తారు అంటారు. ఈ ఫోటోలను చూస్తూ ఉంటే నిజమే అనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## అహం ట్రైలర్‌కు అనూహ్య స్పందన



ఏటర్నిటీ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్, మహేష్ దత్తా, లక్ష్మి నవ్య నిర్మాతలుగా వస్తున్న విద్య వాసుల అహం మే 17న ఆహాలో రిలీజ్ కాబోతుంది. ఈ సినిమాకి మనికాంత్ గెల్లి దర్శకత్వం వహించారు. రాహుల్ విజయ్, శివాని వీరిద్దరూ విద్య వాసులుగా ఏ మాత్రం వారి అహాన్ని తగ్గించుకోకుండా ఎలా పెళ్ళైన కొత్త కాపురాన్ని లీడ్ చేస్తున్నారు, చివరికి ఆ ఈగోస్ నుండి ఎలా బయటకి వచ్చారు అనే కథతో, ఇంటరెస్టింగ్ టైటిల్ తో విద్య వాసుల అహం వివాహం అని క్రియేటివ్ గా వచ్చేలా టైటిల్ డిజైన్ చేశారు, కాప్షన్ కూడా లాంగ్ లాంగ్ ఈగో స్టోరీ అని కథలో క్యారక్టర్లకి తగట్టుగా పెట్టి మన ముందుకు వచ్చి, ట్రైలర్ విడుదల చేశారు, అనూహ్యమైన స్పందన లభించింది. రాహుల్, శివాని పెర్ఫ్మాన్స్ అని అందరూ మెచ్చుకుంటున్నారు, సమ్మర్ లో మంచి రిలాక్సేషన్ ఇచ్చే సినిమాలా ఉంది అని, హాట్ సమ్మర్ లో కూల్ హిట్ అని నేటీజనులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయ సమహవేశంలో డైరెక్టర్ మనికాంత్ గెల్లి మాట్లాడుతూ: కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. వెంకీ స్క్రిప్ట్ రాయడం వలెనే నేను సినిమా చెయ్యగలిగాను, అందరికన్నా ఎక్కువ సపోర్ట్ నాకు కళ్యాణీ మాలిక్ గారు ఇచ్చారు, అయనే హీరోయిన్ ని సజెస్ట్ చేశారు, విష్ణు మూర్తి రోల్ కి అవసరాల శ్రీనివాస్ ని కూడా ఆయనే సజెస్ట్ చేశారు. ఈ సినిమాకి సోల్ మొత్తం మ్యూజిక్, కళ్యాణీ మాలిక్ గారు 4 పాటలని నాలుగు విధాలుగా కంపోస్ చేశారు. స్పెషల్లీ పెళ్లి తరవాత పాట నాకు చాలా ఇష్టం. నా డైరెక్షన్ డిపార్టుమెంటుకి థాంక్స్ అండి, నాదేముంది షూట్ చేసి వెళ్ళిపోతాను, మిగతా అన్ని వర్క్ వాళ్ళే చూసుకుంటారు. ఈ మే 17 న మీరు థియేటర్స్ కి వెళ్ళాలిసిన అవసరం లేదు అండి, ఎటువంటి అహం లేకుండా మేమే మీ ఇంటికి వస్తున్నాం, ఆహా లో తప్పకుండా చూడండి.

## కన్నడ బ్యూటీ 'ఆకాంక్ష'



కన్నడ బ్యూటీ ఆకాంక్ష శర్మ ఈ ముద్దగుమ్మ గురించి తెలియని వారుండరు. ఈ అమ్మడు త్రివిక్రమ్ అనే సినిమాతో సౌత్ సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. పలు కంపెనీల కు బ్రాండ్ అంబాసిడర్ గా నటించిన ఆకాంక్ష హీరోయిన్ గా ఇప్పుడిప్పుడే అవకాశాలు దక్కించుకుంటూ ఉంది. క్యాడ్బరీ, సంతూర్ తో పాటు పలు కంపెనీల యాడ్ లో నటించిన ఈమె మహేష్ బాబు, కార్తీ, వరుణ్ దావన్ వంటి స్టార్స్ తో కలిసి కమర్షియల్స్ లో కనిపించింది. మోడల్ గా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈమె ఈ మధ్య కాలంలో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుసగా ఆఫర్లు దక్కించుకుంటుంది. సోషల్ మీడియాలో దాదాపుగా మిలియన్ మంది ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తున్న ఆకాంక్ష శర్మ కు ముందు ముందు సౌత్ స్టార్స్ నుంచే కాకుండా బాలీవుడ్ స్టార్స్ నుంచి కూడా పిలువు రావడం ఖాయం. హీరోయిన్‌గా ఓ రేంజ్ లో బిజీ అవ్వడం ఖాయం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బ్లాక్ డ్రెస్ లో అందాల ఆకాంక్ష క్లీ వేజ్ షో చేస్తే నెట్టింట షేర్ చేసిన ఈ పోటోలను ప్రేక్షకులు తెగ లైక్ చేస్తున్నారు. ప్రేక్షకులు కరువయ్యారు. రాష్ట్రంలో సినిమా థియోటర్లకు తాళాలు వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలతో పాటుగా ఓవైపు ఐపీఎల్ సాగుతుండటం, వచ్చేనెల 2 నుంచి మినీ వరల్డ్కప్ మొదలుకానుండటంతో సినిమాలకు వెళ్లే ప్రేక్షకులు కరువయ్యారు. దీంతో చాలా సినిమా థియో టర్లు ఖాళీగా ఉన్నాయి. దీంతో తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియోటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో పది రోజుల పాటు థియోటర్లను మూసేస్తున్నట్లు అత్యవసర ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అక్యుపెన్సీ తక్కువ ఉండటం, నిర్వహణ ఖర్చులు పెరుగ డంతో సింగిల్ స్క్రీన్ థియోటర్ల యాజమాన్యాలు తాత్కాలిక విరామం ప్రకటించాయి. శుక్రవారం నుంచి వచ్చే పది రోజులు సింగిల్ స్క్రీన్ థియోటర్లలో ఎలాంటి షోలు వేయవద్దని థియోటర్స్ అసోషియేషన్ నిర్ణయం తీసుకున్నది. ఎన్నికలతో పాటుగా ఐపీఎల్ ప్రభావంతో పెద్ద సినిమాలు విడుదల కావడం లేదు. చిన్న చిన్న సినిమాలు వచ్చినా.. వాటిని ప్రేక్షకులు ఆదరించడం లేదు. దీంతో సినిమా హాళ్లలో నిజంగానే ఈగలు కొట్టుకునే పరిస్థితులు దావురిం చాయి. కొంత పెద్ద నగరాలతో పోలిస్తే.. ఇది చిన్న పట్టణాలు, మండలాల్లో మరింత ప్రభావం చూపించాయి. ఫలితంగా పది రోజులు థియోటర్లకు తాళాలు వేయా లని నిర్ణయం తీసుకు న్నారు. ఎల్లుండి నుంచి రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియోటర్లలో సినిమాలు ఆడవు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044